నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 23, జనవరి 2023 16 పేజీలు








# మతసామరస్యానికి పెద్దపీట



2లో...

## మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

అర్వపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతసామరస్యానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



# వరి పైర్లకు.. తెగుళ్లు

- పిలక దశలో వరిపైర్లు
- జింక్ లోపంతో నిస్సారమైన భూమి
- నిలిచిన పైర్ల ఎదుగుదల

**నడిగూడెం ప్రభాతవార్త:** వాతావరణంలో పగటి ఉష్ణోగ్రతలు పెరగడం, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం, పిలకదశలోనే తెగుళ్లు సోకడంతో వరిపైర్ల ఎదుగుదల నిలిచిపోయి ఎర్రబారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో డిసెంబర్ రెండవవారంలో ముందస్తుగా సాగు చేసిన వరిపైర్లు తెగుళ్ల బారినపడటంతో ఆదిలోనే నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. జింక్ దాతులోపం కారణంగా భూమి నిస్సారంగా తయారై తెగుళ్ల బారిన పడుతున్నాయి. అగ్గి తెగులు, ఆకుచుట్టపురుగు, మొగి పురుగు తెగుళ్లు వరిపైర్లకు సోకుతున్నాయి. ప్రభుత్వం సబ్సిడిపై జింక్ ఇవ్వడం లేదు.

ప్రతి సంవత్సరం దుక్కులు దున్నేటపుడు జింక్ భూమిలోవేసి కలియదున్నుతారు. ఈ క్రమంలో భూమిలో పోషక విలువలు పెరుగుతాయి. చీడ పీడలను కొంత మేరకు నివారించే అవకాశం ఉంటుంది. జింక్ వేయకపోవడంతో భూమి నిస్సారంగా తయారై పిలకదశలో ఉన్న వరిపైర్లకు తెగుళ్ల సోకి రైతులు నష్టపోతున్నారు. బోర్లు, బావులు కెనాల్స్ కింద నెల రోజుల క్రితం రైతులు నాట్లు వేశారు. పైర్లు పిలకదశకు వచ్చేసరికి పరిస్థితులు మారడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పాలుపోని స్థితిలో వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు తీసుకొని తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టారు. ఈ యాసంగిలో రైతులు సింక్లు, హెచ్ఎంటి

వివరాలు 2లో..



# దామరచర్ల రైల్వేస్టేషన్ పునర్ నిర్మాణం.. జరిగేనా..?

**దామరచర్ల ప్రభాతవార్త:** పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దామరచర్ల మండల కేంద్రంలో శిథిలమై పోయిన రైల్వేస్టేషన్ పునర్‌నిర్మాణం జరగకపోవడంతో దశాబ్దకాలంగా ప్రజల ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. అనేక విషయాలపై శ్రద్ధ పెట్టేనాయకులు ప్రజలందరికీ ఉపయోగపడే రైల్వే స్టేషన్ నిర్మాణంపై మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే అంటున్నారు.



పారిశ్రామిక అభివృద్ధికి పునాదులు పడుతున్న తరుణంలో రెండు దశాబ్దాల క్రితమే బీబీనగర్- నడికుడి రైల్వేమార్గం నిర్మించారు. ఆ సమయంలోనే దామరచర్ల, కొండ్రపోల్‌లలో రైల్వేస్టేషన్‌లు నిర్మించి

2 లో..

# ఆదర్శ రైతుకు అరుదైన గౌరవం

- మార్కెట్ కమిటి చైర్మన్‌గా 'మర్ల' నియామకంతో రైతుల్లో హర్షాతిరేకాలు
- సమీకృత, సమగ్ర, సుస్థిర వ్యవసాయంతో అధిక ఫలసాయం



2 లో..

త్రిపురారం, జనవరి 22 ప్రభాతవార్త పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న చందంగా అంతారెడ్డి-రుక్కమ్మ ఆదిదంపతులుకు తొలిసంతానంగా అణిముత్యంలాంటి మంచి మనసున్న కుమారుడు మర్ల చంద్రారెడ్డి రూపంలో వారికి జన్మించడం వారి




# వరి పైర్లకు తెగుళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

సన్నరకం వరివిత్తనాలు వేశారు. ఎక్కువగా యాసంగిలో సన్నరకం విత్తనాలు వేయడం సర్వసాధారణం. ప్రభుత్వం సబ్సిడిపై విత్తనాలు ఇవ్వడం నిలిపివేయడంతో రైతులు మారెృకట్‌లో అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసుకొని సాగుచేశారు. ఎకరా నికి రూ.10 నుండి రూ.15 వేలు పెట్టుబడిపెట్టి ముందస్తుగానే సాగు చేయగా పిలకదశలో పైర్లు తెగుళ్ల బారినపడటం రైతులకు నష్టాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే వరిపైర్లకు రెండు పర్యాయాలు యూరియా చల్లారు.రైతులు ఎక్కు వగా దొడ్డురకం యూరియా వాడుతున్నారు. ఎరువుల దుకాణాలలో 45 కేజీల బా ్యగు రూ.330 నుండిరూ.350 లు చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలనుండి కూడా రైతులు యూరియా కొంటున్నారు. వాతావరణంలో మార్పుతోపాటు మంచు తీవ్రంగా కురవడం, వరిపైర్లకు తెగులుసోకి ఎ దుగుదల నిలిచిపోయి పైర్లు ఎర్రబారుతున్నాయి. రెండు రోజుల నుండి ఉష్ణోగ్రతలు మరింత తగ్గడం, మంచు కురవడం, పిలకదశలో ఉన్న వరిపైర్లకు నష్టం వాటిల్లుతుంది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రపర్యటన నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చి వరిపైర్లు దెబ్బతినకుండా, తెగుళ్లబారిన పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోనున్నారు.

# దామరచర్ల రైల్వేస్టేషన్ పునర్‌నిర్మాణం జరిగేనా..?

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేశారు. అప్పట్లో ఇక్కడ కేవలం ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నిలుపుదల చేసేవారు. సిబ్బంది ఉండేందుకు అప్పట్లోనే క్వార్టర్స్ నిరా ్మణం కూడా జరిపారు. టిక్కెట్ల కౌంటర్, ప్రయాణీకుల వసతి గది నిర్మించారు. కానీ కొద్ది సంవత్సరాల తర్వాత రైళ్లు ఏవీ కూడా అక ్కడ ఆగకపోవడంతో కాలక్రమంలో ఆ భవనాలు అసాంఘిక కార్య క్రమాలకు నెలవులుగా మారి తలుపులు, కిటికీలు చోరీకి గురికావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. రాను రాను దామరచర్ల మండలం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధిపథంలో దూసుకు పోతుండగా ఇక ్కడి పరిశ్రమలలో పనిచేసేందుకు పలు రా ష్ట్రాల నుండి ఉద్యోగులు, వలస కార్మికులు వేలాది సంఖ్యలో తరలి వస్తున్నారు. దామరచర్లకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న విష్ణుపురం స్టేషనే దిక్కుగా మారడంతో అక ్కడికి చేరుకోవాలంటేనే అనేకప్రయాసలు పడాల్సిన దుస్థితి నెలకొంది. సక్రమంగాలేని రోడ్లు, కంపచెట్ల ్లతో అటవీ ప్రాంతాన్ని తలపించే విష్ణుపురం రైల్వే మార్గంలో తాగుబోతుల అడ్డాగా ఉండటంతో ప్రయాణీకులు భ యపడే పరిస్థితి ఉంది. ఇక రాత్రివేళ స్టేషన్‌కు చేరుకున్నా అక్కడ నుండి ఇండ్లకు చేరుకునే పరిస్తితి లేకుండా ఉందని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తునా ్నరు. ప్రస్తుతం ఉన్న రైల్వేమార్గంతోపాటు కొత్తగా విష్ణుపురంనుండిజాన్ పహాడ్, జగ్గయ్యపేట,విజయవాడ వరకు ఒక మార్గం, పిడుగురాళ్లనుండి కాళహస్తి మీదుగా తిరుపతికి మరొకమార్గం నిర్మిస్తుండటంతో వివిధ పట్టణాలకు వెళ్లే మండల ప్రజలు దామరచర్లలో రైల్వేస్టేషన్ లేక నానా అగచాట్లు ప డుతునా ్నరు. స్టేషన్‌ను పునర్ నిరి ్మంచాలంటూ ఇప్పటికే అనేక మంది రాజకీయ పార్టీ నాయకులు రైల్వేఉన్నతాధి కారులకు మొరపెట్టుకొని ఏళ్లు గడుస్తునా ్న ఆ వైపుగా చర్యలు ప్రారంభించిన దాఖలాలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్ నిర్మించాలన్న తమ కల సాకారం అయ్యేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# అదర్శ రైతుకు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి..)

పూర్వజన్మ సుకృతంగా చెప్పవచ్చు. తన తండ్రి రైతుగా, గ్రామసర్పంచ్‌గా ప్రజలకందిస్తున్న సేవలను పునికిపుచ్చుకొని అయన వారసత్వాన్ని నిలిపేందుకు చదువులో రాణిస్తూ విద్యార్థి దశ నుండే అదర్శ, అభ్యుదయ భావాలతో నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్న చంద్రారెడ్డి ఉన్నత విద్యనభ్యసించినప్పటికీ తన కుటుంబ జీవనం కొరకు ఉద్యోగ వేట చేయకుండా సామాజిక స్ఫృహతో అయన యువ నాయకత్వంలో యువతను తట్టిలేపారు. అనంతరం త్రిపురారంలో తన చిన్నమామ అనుముల నర్సింహ్మారెడ్డి ప్రోత్సాహం, ప్రేరణతో మర్ల సుశీలను వివాహమాడి ఇక్కడే స్థిరపడ్డారు. 1979 నుండి క్రీయాశీలక రాజకీయాల్లో ఉన్న అయన ధర్మపత్ని సుశీల అయన సేవాభావాన్ని గుర్తెరిగి వ్యవసాయం, డైరీ నిర్వహణతో అయనకు చేదోడు వాదోడుగా ఉన్నారు. పాడి-పంట రెండు కళ్లుగా భావించిన తాను ఒక గేదె ఒక ఎకరం పంటతో సామానమంటూ రైతులు మూసపద్దతి వ్యవసాయాన్ని వీడనాడి అందుబాటులో ఉన్న అధునీక, సాంకేతికతను వినియోగించుకొని సేంద్రియ పద్దతుల్లో పలువురికి అదర్శంగా నిలవడంతో పాటు డ్రమ్‌సీడర్, ఎదజల్లే పద్ధతి యాంత్రికరణ వినియోగాన్ని ప్రోత్సాహించాడు. సుస్థిర, సమీకృత, సమగ్ర వ్యవసాయంతోనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం పొందడంతోనే రైతు మనుగడ సాధ్యమని, అందుకు యువత నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు అత్మగౌరవం, అత్మవిశ్వాసంతో అర్థిక స్వావలంబన సాధించేందుకు వ్యవసాయాన్ని చేయాలన్నారు. అత్మ ప్రాజెక్ట్ జిల్లా డైరెక్టర్‌గా వ్యవసాయశాఖ అధికారుల, శాస్త్రవేత్తలతో క్షేత్రస్థాయిలో సాగు పద్దతులపై సందర్శన, సలహాలు, సూచనలతో రైతులకు అవగాహన కల్పించారు. లయన్స్‌క్లబ్ ద్వారా మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, భోధన సామాగ్రి పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలాంటి సామాజీక కార్యక్రమాలు ప్రజలకు చేరవయ్యారు. వ్యవసాయం, డైరీ నిర్వహణ కొనసాగిస్తూనే తన అలోచనకు అనుగుణంగా వ్యవసాయంతోనే రైతు అత్మగౌరవం, అరి ్థకాభివృద్ది సాధించవచ్చుననే అత్మ విశ్వాసంతో తండ్రి చంద్రారెడ్డి అలోచనలు అయా రంగాలపై పెట్టి ఉత్తమ రైతుగా పలు అవార్డులు అందుకున్న అయన వారసుడు మర్ల అనిల్‌కుమార్‌రెడి ్డ. పుత్రుడు పుట్టినప్పుడు కలగదు పుత్రోత్సహాం అ పుత్రుని పలువురు పొగిడినప్పుడే నిజమైన పుత్రోత్సమంటూ జీవిత చరమాంకంలో అయన తల్లి రుక్కమ్మ అది చూశారు. 1979 నుండి క్రీయాశీల రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవే పరామాదిగా భావించిన చంద్రారెడ్డి ఎప్పుడు పదవుల కోసం పాకులాడకుండానే అయన సేవా నిరతిని గుర్తించి ఎన్నో పదువులు వరించాయి. పదవులతో అయనకు



వన్నెరావడంతో కాకుండా, అయనతోనే పదవులకు వన్నె వచ్చింది. తాను పదవిలో ఉన్నా, లేకున్నా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, తనను నమ్మివారి కోసం అహర్నిశలు నిస్వార్థంగా రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేస్తున్న అయన అందరి తలలో నాలుకలా ఉంటూ అందరి మదిలో సుస్థిర స్థానం సంపాదించారు. 1997 నుండి 2013 వరకు నీటి వినియోగదారులు సంఘం చైర్మన్‌గా మూడు పర్యాయాలు ఏకగ్రీవంగా పనిచేసిన అయన 2002 నుండి 2007 వరకు తుంగపాడ్ డిస్ట్రిబ్యూటరీ కమిటి చైర్మన్‌గా పనిచేసి కాలువ చివరి భూములకు నీరందించారు. 2001 నుండి 2006 వరకు అయన సతీమణి మర్ల సుశీల ఎంపిపిగా పనిచేశారు. ఎదిగే కొద్ది ఒదిగే సూక్తిని నమ్మిన అయన ఎప్పుడు సామాన్యకార్యకర్తగానే అందరిలో కలిసి ఉంటారు. అయన రాజకీయ చతురతలో అపరచాణుక్యుడిని తలపించే పనితనం అయనపై గల నమ్మకాన్ని మరింత పెంచి మంత్రి గుంటగండ్ల జగదీష్‌రెడ్డిని అబ్బురపరిచి రాజకీయాలతో పాటు అయన అధ్వర్యంలో దేశంలోనే మొదటి సారిగా కోటి రూపాయల వ్యయంతో నేషనల్ లైవ్‌సా ్టక్ మీషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గొర్రెలఫామ్‌ను స్వయంగా సందర్శించిన మంత్రి ఫామ్ ఏర్పాటులో చంద్రారెడ్డి ప్రేరణ, అలోచన అద్భుతమన్నారు. ప్రజాసేవకు పదవులే ప్రామాణికం కావని, సాగర్ ఉప ఎన్నికల్లో నోముల భగత్‌కుమార్‌కు మండలంలో అధికమెజార్టీని సాధించడంలో క్రీయాశీలకంగా వ్యవహరించిన చంద్రారెడ్డిస్థాయికి తగినదిగా గుర్తించి అయనను నిడమనూరు వ్యవసాయ కమిటి చైర్మన్‌గా నియమించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక ్తమవుతున్నాయి. వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు ఎలాంటి మెరుగైన సేవలందించవచ్చోలో వాస్తవ రూపంలో తెలియజేసి మార్కెట్ అర్థికాభివృద్దితో రైతులకు నాణ్యమైన, మెరుగైన సేవలందించడంలో ఎలాంటి సందేహం లేదు. అ పదవితో సంబంధిత అధికారులను, రైతులను సమన్వయం చేస్తూ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎంఎల్‌సి మంకెన కోటిరెడ్డి సహకారంతో వన్నె తెచ్చి అదర్శ వ్యవసాయ వార్కెట్‌గా రూపొందిస్తారని పలువురు అశిస్తున్నారు.

# మతసామరస్యానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను సమాన గౌరవిస్తూ వారి సాంప్రదాయాలకు అనుగుణంగా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మజీద్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ముస్లిం పెద్దలు మంత్రి, ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, జడ్పివైస్ చైర్మన్ వెంకటనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఎఈఈ పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్

*ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీఆవ్ ఇంజనీర్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్దానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్, రెజోనెన్స్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో పరీక్ష నిర్వహణకు 19కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పరీక్షలకు 6,664మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెక్షన్స్‌లో జరిగినట్లు, ఉదయం సెక్షన్స్‌కి 5,194 మంది (77.94)శాతం హాజరుకాగా, మధ్యాహ్నం సెక్షన్‌కి 5,166మంది (77.52)శాతం మంది హాజరైయ్యారని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్బంగా అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, చీఫ్ సూపరింటెండెంట్లు రమేష్, ప్రసన్నరావు, లైజనింగ్ అధికారులు శ్రీనివాసరావు, రవిబాబు, సహాయ లైజనింగ్ అధికారులు కరుణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం

## -ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు

## -యువతకు క్రీడల్లో ప్రోత్సాహం

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి22:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం రాత్రి మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ స్కూల్ ఆవరణలో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పినపాక నియోజకవర్గంలో ట్రస్టు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలం నుంచి యువత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత క్రీడల్లో రాణించేందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి అన్ని రకాలుగా ప్రోత్సాహం అందజేస్తామన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తొలుత విద్యార్థులు, యువత, మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రేగా విష్ణు ట్రస్టు నిర్వహకులు, ప్రభుత్వ విప్ రేగా సతీమణి సుధారాణి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా చంద్రారెడ్డి ప్రమాణస్వీకారం

త్రిపురారం, జనవరి 22 ప్రభాతవార్త




త్రిపురారం మండలానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఇటీవల నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులైన విషయం విధితమే. మార్కెటింగ్‌శాఖ అధ్వర్యంలో ఈనెల 23న ఉదయం 11గంటలకు నిడమనూర్‌లో మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా మర్ల చంద్రారెడ్డితో పాటు పాలకమండలి పదవీ ప్రమాణస్వీకారం చేయ నున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌తో పాటు అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీలు ఎంసి కోటిరెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నందున రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులతో పాటు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. అదే విధంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాణిజ్య భవన సముద్రాయాలు, కార్యాలయాల ప్రారం భోత్సవానికి సోమవారం మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు టేస్కాబ్ వైస్‌చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి, డిసిఎంస్ జిల్లా చైర్మన్ వట్టె జానయ్యలు రానున్నట్లు ఫాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ జయరాంనాయక్ తెలిపారు.

## ప్రింటింగ్ ప్రెస్ యాజమానులసమస్యలనుపరిష్కరిస్తా

**-పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్**

మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త



మారుతున్న అధునీక సాంకేతికతను వినియోగించుకోవడంలో ఎదుంవుతున్న సమస్యలను పరిష్కరించుకొని తమ రంగంలో అర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం రాయితీలు కల్పించాలని ప్రింటింగ్ యాజమానుల సంఘంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు పెరుగుతున్న ముడిసరుకు ధరలతో పాటు తమ స్వయం ఉపాధి కొరకు ఎంచుకున్న ఈ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అందరి సహకారంతో పరిష్కరి స్తా నన్నారు. అదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన పట్టణ ప్రింటింగ్ ప్రెస్ యాజమానుల సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. పట్టణ అధ్యక్షులుగా కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి కర్నాటి విశ్వనాధ్, కోశాధికారి దొంగరి రాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడి జనార్ధన్, మామిడాల ఉపేందర్, తుమురుగోటి చంద్రమౌళి, ఈదయ్య, సత్యం, మిద్దెల శ్రీను, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి , మురళీ, సోమలింగం, ఫరీద్ తదిత రులు పాల్గొన్నారు.

## బీష్మ ఏకాదశిని విజయవంతంచేయాలి

**-చైర్మన్ భార్గవ్**

మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్‌పి క్యాంపులో వచ్చే నెల 1న బీష్మ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీవిష్ణు సహస్రనామ స్తోతవిరాట్ పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పేర్కొన్నారు. అదివారం రైస్‌మిల్లర్స్ భవనంలో కార్యక్రమం పోస్టర్లు అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీశ్రీత్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి వారి పర్యవేక్షణలో జరిగే కార్యక్రమంలో కులమత జాతివర్గ బేదాలు లేకుండా అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈయ్యాల ఫణికుమారాచార్యులు, రామానుజాచార్యులు, బందారు కుశలయ్య, రాయపూడి ఉమాశంకర్, లకుమారపు పాండురంగయ్య, ఉదయభాస్కర్, గొంగడి సైదిరెడ్డి, గుండా నాగరాజు, అశోక్, రమేష్, విజయ్‌కుమార్, చిలంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త



కుల,మత,వర్గ, వైషమ్యాలకు తావులేకుండా నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు, అభ్యాగులకు అపన్నహస్తం అందిస్తూ మీకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని గిన్నిస్‌బుక్ రికార్డ్ గ్రహిత సంపత్‌కుమార్ అన్నారు. అదివారం స్థానికంగా ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అత్మీయ సమేళనంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతో పాటు పేద విద్యార్థులకు అవసరమైన ఉచిత బోధన సామాగ్రి తదితర సౌకర్యాలు కల్పించడంతో పాటు రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు, దుప్పట్ల పంపిణీ, అన్నదానం, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం అభినం దనీ యమన్నారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్‌అహ్మద్ మాట్లాడుతూ ప్రజల ఉపయోగం కొరకు ఎన్నో సామాజిక కార ్యక్రమాలు చేపటా ్టమని, కార్యక్రమాల కొనసాగింపును ప్రోత్సాహించేందుకు ఫౌండేషన్ పటిష్టతకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, ఇంటరేషనల్ తైక్వాండో ప్లేయర్ సింధూతపస్వీని, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత వెంకట్రాంనాయక్, ఎఎస్ఐలు నాగూర్, కిశోర్, బిక్షం, జనవిజ్ఞానవేదిక జిల్లా పూర్వ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్ష, కార్య దర్శులు నర్సింహ, సంజీవరెడ్డి, తాజ్‌బాబా, అమీర్‌అలీ, కంచుగంట్ల దయాకర్‌రెడ్డి, వరలక్ష్మి, ఉమ, ఫయీమ్, సిరోజ్, ఫేరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె-హెచ్ 143 నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ కమిటి ఏకగ్రీవ ఎన్నిక

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తకసంఘం భవనంలో టియుడబ్ల్యుజె హెచ్ నియోజకవర్గ కమిటిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా త్రిపురం రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మనుకొండ రామిరెడ్డి, కోశాధికారిచింతారెడ్డి గోపిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పండ్ల నాగరాజు, మల్లేంపల్లి శివభిక్షం, నరేష్‌రెడ్డి, శివబ్రహ్మం, సహాయ కార్యదర్శులుగా మాళోతు రవీంద్రనాయక్, హిందుజ, కార్యవర్గసభ్యులుగా రాకేష్, సురేష్, సుధాకర్, సుబ్బారావు, నరేష్‌లు ఎన్నికయ్యారు. యూనియన్ అనుబంధ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా దుగ్గి ఉషశ్రీ, ప్రధాన కార్య దర్శిగా బత్తిని శోభన్, కోశాధికారిగా ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా రమణకుమార్, పాండునాయక్, విశాఖ, యు గంధర్, సహాయ కార్యదర్శులుగా వీరశంకర్, శంకరాచారి, శ్రీను ఎన్నికయ్యారు. నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా దొంతగాని రాజారమేష్, ప్రధాన కార్యదర్శిగా సాముల వెంకటరెడ్డి, కోశాధికారిగా రమేష్,ఉపాధ్యక్షులుగా నరేష్, సందీప్, వెంకటేష్, రాకేష్, గురవయ్య, శివారెడ్డి, సహాయ కార్యదర్శులుగా వల్లపుదాసు నాగరాజు, వినయ్, యరగాని నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో టియుడబ్ల్యుహెచ్ హెచ్ 143 యూని యన్ జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్టులు త్రిపురం నర్సింహారెడ్డి, ఎలక సైదులు, ధూళిపాళ శ్రీనివాసరావు, ఓరుగంటి నర్సింహారావు, ఎస్ఎం.రఫి, సుంకరి క్రాంతికుమార్, భోజనపల్లి నాగేశ్వరరావు, వట్టికూటి మహేష్, లింగం మధు, తండు వెంకన్న, హరీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొనా న్నరు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి జనగణన చేపట్టాలి

హుజూర్‌నగర్ జనవరి 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి జనగణన చేపట్టాలని బిసి సంక్షేమసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిసి ముఖ్య నాయకుల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. కోసం ఐక ్యం కావాలన్నారు.హుజూర్‌నగర్ పట్టణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చక్రహరి రామరాజును శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ డిపివో యువి.రామ్మోహన్‌రాజు, హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, మండల అధ ్యక్షుడు గడ్డం అంజియాదవ్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, పట్టణ మ హిళ అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కర్ణ కృష్ణ తదితరులు పాల్గొనా న్నరు.

## శివ దీక్షా పరులకు అన్నదానం

చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన శివ దీక్షా శిభిరంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు కొండమడుగు శ్రావణ్‌కుమార్-వీణల దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింహా, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, బీమగోని శ్రీరాములు, తోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం, ఉప్పు కృష్ణ, ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ, నర్సింహా, రమేష్ తదితరులున్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షునిగా శంకర్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా ఢిల్లీ శంకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కమిటీ అధ్య క్షులు డా॥జి.లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షులుగా దాసోజు భిక్షమాచారి, కార్యదర్శిగా ఢిల్లీ మాధవరెడ్డి, కోశాధికారిగా తోర్పునూరి మల్లేశంగౌడ్‌లు ఎన్నికయ్యారు.

## తప్పిన పెను ప్రమాదం

చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి సమీపంలో గల తంగేడువనం వద్ద ఆదివారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. రాజోలు నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్న ఎపి26జెడ్0072 బస్సు లక్కారం లోని తంగేడు వనం వద్దకు రాగానే రోడ్డు పక్కన ట్రక్కు నిల్చుంది. దాన్ని చూసి బుస్సు బ్రేక్ వేయగా, వెనుకాల అతి వేగంగా అజాగ్రత్తగా వచ్చిన ఎపి07 టిఎం 5992 బస్సు డ్రైవర్ ఆర్టీసి బస్సును వెనుకనుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆర్టీసి బస్సు డిక్కి పూర్తిగా దెబ్బతింది. బస్సులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఈ మేరకు ఆర్టీసి బస్సు డ్రైవర్ వేముల రామోహన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సీత పాండు తెలిపారు.

## ధర్నాను జయప్రదం చేయండి

బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త



బీబీనగర్ సమస్య లను పరిష్కరించాలని ఈ నెల 42న బీబీనగర్ రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రెస్ క్లబ్ ముందు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ ప్రజలను కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆద్వర్యంలో నిరంతరం ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువకులు పార్టీలకు అతీతంగా కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# నేడు మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా చంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం



త్రిపురారం, జనవరి 22 ప్రభాతవార్త

త్రిపురారం మండలానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఇటీవల నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులైన విషయం విధితమే. మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23న ఉదయం 11గంటలకు నిడమనూర్‌లో మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా మర్ల చంద్రారెడ్డితో పాటు పాలకమండలి పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌తో పాటు అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీలు ఎంసి కోటిరెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నందున రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులతో పాటు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. అదే విధంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాణిజ్య భవన సముదాయాలు, కార్యాలయాల ప్రారంభోత్సవానికి సోమవారం మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు టేస్కాబ్ వైస్‌చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి, డిసిఎంస్ జిల్లా చైర్మన్ వట్టె జానయ్యలు రానున్నట్లు ఫాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ జయరాంనాయక్ తెలిపారు.

## రైతుల సమస్యలపై రాజీలేని పోరు

నడిగూడెం జనవరి 22 ప్రభాతవార్త

మండలంలోని కర్విరాల గ్రామంలో ఆదివారం కామ్రెడ్ గట్టు గోపాలకృష్ణయ్య వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన స్మారకస్థూపానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మండలసిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి గోపాలకృష్ణయ్య రాజీలేని పోరాటం చేశారన్నారు. తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, మస్తాన్, కేశగాని భద్రయ్య, అంజయ్య,సర్దార్, సతీష్‌రెడ్డి, షరీఫ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## బీష్మ ఏకాదశిని విజయవంతం చేయాలి



మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్‌పి క్యాంపులో వచ్చే నెల 1న బీష్మ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రవిరాట్ పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పేర్కొన్నారు. అదివారం రైస్‌మిల్లర్స్ భవనంలో కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీశ్రీత్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి వారి పర్యవేక్షణలో జరిగే కార్యక్రమంలో కులమత జాతివర్గ బేదాలు లేకుండా అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈయ్యాల ఫణికుమారాచార్యులు, రామానుజాచార్యులు, బండారు కుశలయ్య, రాయపూడి ఉమాశంకర్, లకుమారపు పాండురంగయ్య, ఉదయభాస్కర్, గొంగడి సైదిరెడ్డి, గుండా నాగరాజు, అశోక్, రమేష్, విజయ్‌కుమార్, చిలంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త

కుల,మత,వర్గ, వైషమ్యాలకు తావులేకుండా నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు, అభ్యాగులకు అపన్నహస్తం అందిస్తూ మీకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని గిన్నిస్‌బుక్ రికార్డ్ గ్రహీత సంపత్‌కుమార్ అన్నారు. అదివారం స్థానికంగా ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అత్మీయ సమేళనంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతో పాటు పేద విద్యార్థులకు అవసరమైన ఉచిత బోధన సామాగ్రి తదితర సౌకర్యాలు కల్పించడంతో పాటు రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు, దుప్పట్ల పంపిణీ, అన్నదానం, అనాథశరణాల అర్హులకు సేవలందించడం, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్‌అహ్మద్ మాట్లాడుతూ ప్రజల ఉపయోగం కొరకు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని, కార్యక్రమాల కొనసాగింపును ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ పటిష్టతకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, ఇంటరేషనల్ తైకాండో ప్లేయర్ సింధూతపస్వి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట్రాంనాయక్, ఎఎస్ఐలు నాగూర్, కిశోర్, బిక్షం, జనవిజ్ఞానవేదిక జిల్లా పూర్వ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ, సంజీవరెడ్డి, తాజ్‌బాబా, అమీర్‌అలీ, కంచుగంట్ల దయాకర్‌రెడ్డి, వరలక్ష్మి, ఉమ, ఫయీమ్, సిరోజ్, ఫేరోజ్ తదితరులు




## లేబర్ ఇన్సూరెన్స్ ఈశ్రామ్‌కార్డులు ఉచితంగా పంపిణీ

నేరేడుచర్లరూరల్ జనవరి 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో భారత రాష్ట్రసమితి నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు అరబండిసురేష్‌బాబు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇశ్రామ్ కార్డులు ఉచితంగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ శ్రామ్‌కార్డులు పార్టీ అనుబంధ కార్మిక సంఘం బిఆర్ఎస్‌కెవికి అనుబంధం అని తెలిపారు. గ్రామప్రజలందరు ఈ శ్రామ్‌కార్డ్ తీసుకొని లేబర్ ఇనూస్రెన్స్ కార్డు పొందాలని, ఇన్సూరెన్స్ పొందిన ఏ కార్మికుడికైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం వారిని, వారి కుటుంబ సభ్యులను బీమా ద్వారా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుంకరబోయిన స్వాతిమధు, ఎంపిటిసి మండలరాజేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికోల లక్ష్మినారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాజేష్, ఎరమాద గిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మునగాల జనవరి 22 ప్రభాతవార్త

మండలపరిధిలోని కలకోవగ్రామంలో గత పది రోజులక్రితం అమరగాని సైదయ్య మృతి చెందటంతో ఆదివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సైదయ్య చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మా వతి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైదయ్య మృతి బాధాకరమన్నా రు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు డిఎస్‌పి అమరగాని కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పిచ్చయ్య,చంద్ర య్య, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో రూ.5వేల ఆర్థిక సహాయం

వేములపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:



మొల్కపట్నం గ్రామానికి చెందిన దేవరకొండ రేణుక భర్త నవీన్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వేములపల్లి మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా గ్రామపంచాయతీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డిలు ఆదివారం దేవరకొండ రేణుకకు రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందులు జానకిరాములు, కానుగు రాములు, పందులు సైదులు, ఉగ్గిడి సైదులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఉ ఫోటో:I,2



తిప్పర్తి,22 జనవరి,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా శక్తివంచన లేకుండా అండగా ఉంటానని నల్లగొండ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. ఆదివారం గోదావరిగూడెంకు చెందిన నేలపట్ల వెంకటేశం కుటుంబానికి



10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మామిడాలలో మాజి సర్పంచ్ మొక్కిరాల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా వారి ఇంటివెళ్లి అతని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల పర్యటలో భాగంగా గ్రామాలలో రైతులు,రైతు కూలీలు ,ప్రజలతో మాట్లాడారు. కేసిఆర్ పాలన గురించి,రైతుబంధు,పించన్లు, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కేసిఆర్ పాలన పేదలకు అన్నివర్గాలకు అందుతున్నాయని చెప్పడంతో ,మరోసారి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఆశీర్వదించాలని,కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల జానయ్య యాదవ్, శంకర్, జానీపాషా, సుభాన్,శ్రీనివాస్, ఎంకన్న, మదు, పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ యాజమానుల సమస్యలను పరిష్కరిస్తా

మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త



మారుతున్న అధునీక సాంకేతికతను వినియోగించుకోవడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకొని తమ రంగంలో అర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం రాయితీలు కల్పించాలని ప్రింటింగ్ యాజమానుల సంఘంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు పెరుగుతున్న ముడిసరుకు ధరలతో పాటు తమ స్వయం ఉపాధి కొరకు ఎంచుకున్న ఈ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తానన్నారు. అదివారం స్థానికంగా ఏరాప్టు చేసిన పట్టణ ప్రింటింగ్ ప్రెస్ యాజమానుల సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ప్రధానకార్యదర్శి కరాన్నటి విశ్వనాథ్, కోశాధికారి దొంగరి రాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడి జనార్థన్, మామిడాల ఉపేందర్, తుమురుగోటి చంద్రమౌళి, ఈదయ్య, సత్యం, మిద్దెల శ్రీను, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి , మురళీ, సోమలింగం, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం

నేరేడుచర్లరూరల్ జనవరి 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఆదివారం బహుజన్ సమాజ్‌పార్టీ బూత్ కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ సూర్యపేట జిల్లా ఇన్‌ఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ బహుజనుల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్‌పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అనా న్నరు. ఆ పార్టీ ఏనుగు గుర్తును ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. బూత్ కమిటి కన్వీనర్‌గా నన్నెపంగు హరీష్‌రావు, జనరల్ సెక్రటరీగా శ్రీకాంత్‌లు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కొండమీది నరసింహారావు, ఎ.వెంకటేశ్వర్లు,నాగబాబు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ హయాంలోనే అర్చకులకు, రైతాంగానికి ఆదరణ: జగదీష్‌రెడ్డి

## 18వ వార్షిక,పుష్కర పంచాంగ ఆవిష్కరణ



*నల్లగొండ అర్బన్,21జనవరి, ప్రభాతవార్త:* రాష్ట్రంలో 2014కు ముందు దుర్భరంగా ఉన్న అర్చకులు, రైతుల పరిస్థితి నేడు గౌరవంగా ఉందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి అన్నారు.నల్లగొండలోని టిడిడి కళ్యాణమం డపంలో శోభకృత్‌నామ సంవత్సరానికి గాను 18వ పంచాంగంతోపాటు పుష్కర పంచాగాన్ని ఆదివారం మంత్రి జగదీశ్‌రెడ్డి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 తరువాత కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ హయాంలోనే అర్చకులకు ఆధరణ, గౌరవం దక్కిందన్నారు. ఒకప్పుడు అర్చకులకు,గ్రామాలలో వ్యవసాయ చేసుకునే వారికి పిల్లనివ్వాలంటే బయపడే రోజులు ఉండేవని, ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువచ్చిన పథకాలు, విప్లవాత్మక మార్పులతో విదేశాల్లో ఉన్నఅర్చకులు స్వదేశానికి వస్తుండటం, ఐటి ఉద్యోగులు సైతం తమ ఉద్యోగాన్ని వదిలి తమ గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి వస్తున్నారని అన్నారు.అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని అన్నారు.ఈ నేపధ్యంలో కక్షకట్టి మతాలు, వర్గాలమద్య చిచ్చుపెట్టడానికి ప్రయత్నిస్తున్న వారిపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, దైవజ్ఞశర్మ, మోహన్‌శర్మ, అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేంద్ర శర్మ, అర్చక ఉద్యోగ సంఘం అధ్యక్షులు కృష్ణమాచార్యులు ,

## దేవాలయాలతో మానసిక ప్రశాంతత: గుత్తా



*చిట్యాల,21జనవరి,ప్రభాతవార్త:* ఆధ్యాత్మిక కేంద్రాలవల్ల మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే హరిహర పుత్ర అయ్యప్పదేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణాలోని అన్నిదేవాలయాలు గొప్పగా అభివృద్ధి చెందాయని అన్నారు. అయ్యప్పస్వామి గుడి నిర్మాణానికి అన్ని విదాల సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయానికి స్థలం కావాలని కోరడంతో జిల్లా కలెక్టర్ ,ఆర్డీవో, స్థానిక తహసీల్దార్‌లతో మాట్లాడి స్థల సేకరణ చేసినట్లు తెలిపారు. దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. స్థానిక వ్యాపారులు, అయ్యప్ప భక్తులు చందాలు ఇవ్వన్నున్నట్లు ప్రకటించారు.శంకుస్థాపన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్‌కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి, లారీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాటి నర్సిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు, చిట్యాలమండల బిఆర్ఎస్ పార్టీ నేతలు,అయ్యప్ప భక్తులు చందారవీందర్, పొన్నం లక్ష్మయ్య, జడల చిన మల్లయ్య యాదవ్, బాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత గిరిజన చట్టాలతో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరణ



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 22:* దళిత, గిరిజన చట్టాలతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఆదివారం హాలియాలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర గతిని మార్చిన మార్క్స్ జీవిత లక్ష్యమని దోపిడి లేని సమాజాన్ని ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన కుల వ్యవస్థను రూపుమాపడానికి తమ సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకంలో సామాజిక ఉద్యమాలు ముందు సాగాలన్నారు. నేడు దేశంలో మనోభావాల పేరిట మనుషుల పైన జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు ప్రజల ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయన్నారు. కెవిపిఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు. గత 15 ఏళ్లుగా కెవిపిఎస్ ముద్రిస్తున్న డైరీ, క్యాలెండర్ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు దైద శ్రీను, దొంతాల నాగార్జున, గిజన సంఘం జిల్లా అధ్యక్షులు కుర శంకర్‌నాయక్, అకారపు నరేష్, కోరే రమేష్, సురేష్‌నాయక్, కేతేపల్లి మురళి, షాకీర్, నల్లగంతుల నాగరాజు, పేరిక నాగరాజు, కంభంపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ ఉత్సవం

*మేళ్ళచెరువు జనవరి 22 ప్రభాతవార్త* స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణం నక్షత్రం సందర్భంగాకళ్యాణ మహోత్సవ కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, సకల దేవీదేవతలకు ఆహ్వాన ఉత్సవం, మాంగల్యధారణ, తలంబ్రాలు, నీరాజనములు, మంగళహారతులు, భజనలు,పల్లకీసేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు లక్ష్మి, తరుణాచార్యులు, కృష్ణమోహనాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి ఆశయాలను అమలు చేయాలి

*మేళ్ళచెరువు జనవరి 22 ప్రభాతవార్త* స్థానిక మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయ భవనంలో ఆదివారం జరిగిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఊట్కూరు కృష్ణమూర్తి, ప్రథమ వర్ధంతి సభలో సంఘఅధ్యక్షులు కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ కృష్ణమూర్తి పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు రావెళ్ల సీతారామయ్య, పూర్ణచారి, కాచిరాజు లక్ష్మీనర్సింహారావు, పుల్లయ్య, మస్తాన్, నాగేశ్వర్రి,బొల్లం రాంబాబు, విద్యాసాగర్‌రావు, నరస య్య, లక్ష్మీపతితోపాటు అధిక సంఖ్యలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె- 143 నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డి



*నేరేడుచర్లటౌన్ జనవరి 22 ప్రభాతవార్త* తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్లకుచెందిన ప్రముఖ దినపత్రిక జర్నలిస్ట్ మానుకొండ రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని వర్తక సంఘం భవనంలో జరిగిన ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మానుకొండ రామిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో నియోజ కవర్గంలోని జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి ప్రయత్నిస్తానని, గ్రామీణ ప్రాంత విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రామిరెడ్డి ఎంపిక పట్ల నేరేడుచర్ల

## అనాథలను ప్రభుత్వమే ఆదుకోవాలి




*చిట్యాల,21జనవరి,ప్రభాతవార్త:* దిక్కుమొక్కులేని అనాథ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ మహాజన సోషలిస్టుపార్టీ మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనాథపిల్లలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.వారు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు.కూడు,చదువుతో మొదలుకొని కులం పేరువరకు వారి జీవితాలలో ప్రతిఒక్కటీ వివాదకరంగా ఉందని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇన్చార్జ్ ఎర్రసాని గోపాల్ మాదిగ, సీనియర్ నాయకులు సోమల పురుషోత్తం మాదిగ, అంబాల నవీన్ మాదిగ ,నాగిళ్ల స్వామి మాదిగ, తదితరులు ఉన్నారు.

## దైవ చింతనలో మానసిక ప్రశాంతత

*చింతపల్లి,21జనవరి,ప్రభాతవార్త:* మండల పరిధిలోని పోలేపల్లి ,రాంనగర్ గ్రామ సమీపంలో గల గట్టు పీర్లదర్గా ఉరుసు ఉత్సవాలలో టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే దైవ చింతనలో మానసిక ప్రశాంతతలభిస్తుందని అన్నారు.మతాలకు అతీతంగా రాష్ట్ర నలుమూలలనుండి భక్తులు దర్గాను దర్శించడానికి వస్తారని అన్నారు. అందరూ ఆ బగవంతుని ఆశిస్సులతో ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంతో స్థానిక ఎంపిటిసి సునిత వసంత్ నాయక్, మాజి ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్‌గౌడ్, దోంతగోని శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్ నాయక్, గడిగ లింగం గౌడ్, జైపాల్‌నాయక్, మోతిలాల్ ,మహేందర్, ఇమ్రాన్:, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



*చింతపల్లి,21జనవరి,ప్రభాతవార్త:* చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి ,రాంనగర్ గ్రామ సమీపంలో గల గట్టు పీర్లదర్గా ఉరుసు కార్యక్రమాల్లో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దర్గా అనతికాలంలోనే ఎంతో ప్రాచుర్యం పొందుతున్నదని , దర్గా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి సిసిరోడ్డు నిర్మాణ పనుల కోసం కృషి చేస్తామనిహామి ఇచ్చారు.హిందూ ముస్లీం ఐక్యతకు పూర్వకాలంనుడి ఈ దర్గాకు ఒంతోమంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకోవడం చెప్పుకోదగ్గ విషయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ప్రార్థన మందిరాల అభివృద్ధికోసం దాతలు ముందుకు వచ్చి ఇలాంటి ప్రాచుర్యం పొందిన దర్గాలకు సహకరించినట్లైయితే తోడ్పాటు అందించినవారవుతారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మజీద్ మందిరాలకు, దేవాలయాలకు దేవాదాయశాఖ వర్క్‌బోర్డులు అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు.ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగా జరగటం చెప్పుకోదగ్గ విషయం అన్నారు.ఈ సందర్భంగా దర్గాల కమిటి నిర్వాహకులు పడకంటి జంగయ్య,కమిటి సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ, టిఆర్ఎస్ నాయకులు డి.శేఖర్‌రెడ్డి, వి.సాగర్‌రావు,నరేందర్‌రావు, చాంద్‌పాషా,ఈరటి మల్లేష్,ముద్దం జోగయ్యగౌడ్, గోవర్ధన్‌రెడ్డి,అండేకార్ అశోక్, ముద్దం కృష్ణయ్య, జి. శ్రీనివాస్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుని మోజులో పడి కన్న పిల్లలను వదిలేసిన కసాయితల్లి

*యాదగిరిగుట్ట, జనవరి 22, ప్రభాతవార్త:*
కష్టమొచ్చినా, పేగు తెంచుకొని పుట్టిన బిడ్డల్ని ఏ తల్లి అయినా వదిలించుకోవాలనుకుంటుందా. అర్ధరాత్రి చిమ్మచీకట్లో రోడ్డు మీద విడిచిపెట్టే ధైర్యం చేస్తుందా. మరి ఆ తల్లిది ఎంత రాతిగుండెనో గాని పదేళ్లలోపు వయసున్న తన ముగ్గురు బిడ్డల పట్ల ఇలా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించింది. లక్ష్మీనరసింహుడి పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన మానవతావాదుల గుండెలను పిండేస్తోంది. పోలీసులు బాధిత చిన్నారుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా సరూర్నగర్‌లోని భగత్ సింగ్నగర్‌కు చెందిన బాబురావు, లక్ష్మి, పన్నెండేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అక్కడే కాపురం పెట్టారు. ఈ జంటకు 10, 5, 2 ఏళ్ల వయసుగల ముగ్గురు కుమారులు, ఎనిమిదేళ్ల కూతురు ఉన్నారు. బాబురావు, లక్ష్మిది ఆది నుంచి కలహాల కాపురమే మూడేళ్ల క్రితం బాబురావు ఇంట్లో చెప్పా పెట్టకుండా ఎటో వెళ్లిపోయాడు. తర్వాత లక్ష్మి అదే ప్రాంతానికి చెందిన ఓ ఆటో డ్రైవర్‌తో వివాహేతర సంబంధం పెట్టుకొని ఇటీవల అతడిని పెళ్లిచేసుకుంది. తమ కాపురానికి పిల్లలు అడ్డుగా ఉన్నారని, వారిని వదిలించుకోవాలని లక్ష్మి ఆటో డ్రైవర్ అయిన ఆమె భర్త అనుకున్నారు. ముగ్గురు పిల్లలతో కలిసి ఆటోలో ఈ నెల 14న అర్ధరాత్రి యాదాద్రికి చేరుకున్నారు. అనంతరం చిన్నారులను వదిలేసి పరారయ్యారు. అక్కడే ముగ్గురు చలిలో వణుకుతూ తెల్లవారేదాకా గడిపారు. సంక్రాంతి రోజు దైవ దర్శనానికి వచ్చిన భక్తులను యాచించి ఆకలి తీర్చుకున్నారు. పిల్లలను పాశం కోటి అనే ట్రాఫిక్ కానిస్టేబుల్ చూసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు తీసుకుళ్లాడు. అక్కడ ఎస్ఐ సుధాకర్‌రావు జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి. సైదులు సమాచారమిచ్చి ముగ్గురు పిల్లలను అప్పగించారు. భువనగిరిలోని బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. 17న బాలల పరిరక్షణ విభాగం అధికారులు ఆ పిల్లలను విచారించగా, పెద్దబాబు వాళ్ల పెద్దనాన్న సెల్‌ఫోన్ నెంబర్ అధికారులకు ఇచ్చాడు. అధికారులు అతడిని భువనగిరికి రప్పించి విచారించారు. బాబురావు తన తమ్ముడు అని అంగీకరించినా చిన్న తనం నుంచే తమతో దూరంగా ఉంటున్నాడని అతడి పిల్లలతో తనకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయాడు. అనంతరం అధికారులు పిల్లల వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని 20న యాదాద్రి భువనగిరి జిల్లా బాలల పరిరక్షణ సమితి ఎదుట ప్రవేశపెట్టారు. అక్కడి బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. బాలల పరిరక్షణ సమితి విచారణలో పిల్లలు, విస్తుబోయే విషయాలను వెల్లడించినట్లు తెలిసింది. తమ ఏకాంతానికి అడ్డుగా ఉన్న పిల్లలను వదిలించుకునేందుకు లక్ష్మి ఆటో డ్రైవర్ అయిన ఆమె భర్త ఈ నెల 13న రాత్రి భగత్ సింగ్‌నరగ్‌లోని ఇంట్లోనే ఐదేళ్ల కుమారుడి నోట్లో గుడ్డలు కుక్కి గొంతు నులిమి హత్య చేసే ప్రయత్నించారు. దీన్ని 10 ఏళ్లపెద్ద కుమారుడు అడ్డుకున్నాడు. ఆ మరుసటి రోజే ముగ్గురు పిల్లలను యాదాద్రికి తీసుకొచ్చి వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చెగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరాను సన్మానించిన మల్లులక్ష్మీ

*సూర్యాపేట, జనవరి 22, ప్రభాతవార్త:*



ప్రపంచ విప్లవ యోధుడు చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా భారత్ పర్యటనలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన క్యూబా సంఘీభావ సభలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మీ ఆమెను కలిసి పోచంపల్లి చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి చెగువేరా స్ఫూర్తితో సేవ కార్యక్రమాలను అంకితమైన పనిచేస్తుందని అన్నారు.

## కుక్కల దాడిలో 12 గొర్రె పిల్లలు, 3 మేల పిల్లలు మృతి

*దేవరకొండ, జనవరి 22, ప్రభాతవార్త:*



మండలంలోని కాచారం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం కుక్కల దాడిలో 12 గొర్రె పిల్లలు 3 మేకపిల్లలు మృతి చెందాయి. బాధితులు తెలిపిన మేరకు కాచారం గ్రామానికి చెందిన నోముల అంజయ్య అనే వ్యక్తి గొర్రెల పెంపకంతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం గొర్రె పిల్లలు, మేక పిల్లలను గ్రామం బయట పొలలంలో వైర్లతో అల్లిన కంచెలో భద్రపరిచి, గొర్రెల మందను మేతకు తీసుకువెళ్లాడు. కుక్కలు కంచె కింది నుండి గుంత తొవ్వకొని అందులో చొరబడి ఉన్న 12 గొర్రె పిల్లలు, 3 మేక పిల్లలపై కుక్కలు గుంపుగా వెళ్లి దాడి చేసి చంపేశాయి. సాయంత్రం గొర్రెల పెంపకదారుడు నోముల అంజయ్య తిరిగి వచ్చే సరికి గొర్రె పిల్లలు మృత్యువాత పడిఉన్నాయి. మృతి చెందిన పిల్లల విలువ దాదాపు 1 లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా పెద్దగట్టు లింగమంతుల దిష్టి పూజ

**కేసారం నుండి పాదయాత్రగా దేవరపెట్టెను**

**గట్టుకు తీసుకువచ్చిన భక్తులు**

**బలిచల్లే సమయంలో అందుకోవడానికి**

**ఎగబడ్డ యాదవులు**

**భారీగా భక్తుల రాక... పోలీసుల భారీ బందోబస్తు..**

*సూర్యాపేట, జనవరి 22, ప్రభాతవార్త:*
ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దిష్టి పూజ మహోత్సవం ఆదివారం అర్ధరాత్రి యాదవ భక్తులు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఏ పాలెం నుండి సూర్యాపేట జిల్లా కేసారం గ్రామానికి శనివారం చేరుకున్న అదనపు చౌనమ్మ దేవరపెట్టకు రాత్రంతా ప్రత్యేక పూజలు చేసి అనంతరం భారీగా యాదవులు కేసారం నుండి దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి ఆలయంలోకి తీసుకొచ్చారు. ఓ లింగా ఓలింగా నామస్మరణంతో కటారి విన్యాసాలతో గజ్జల నాగులు ధరించి దేవుడి ఉగ్రహాలు ఊగుకుంటూ దేవరపెట్టెను మొసుకుంటూ వచ్చారు. గుట్టపైకి దేవరపెట్టె చేరుకున్న తర్వాత యాదవ సాంప్రదాయ ప్రకారం స్వామి వారికి బోనాలు సమర్పించారు. గర్భగుడి ముందు చంద్రపటం వేసి స్వామి వారి కథలు భక్తులకు తెలియజేశారు. తరువాత తల్లిపిల్ల గొర్రెలను స్వామి వారికి బలిచ్చారు. అనంతరం భలించే సమయంలో బలిని ముట్టుకోవడానికి యాదవ భక్తులు పెద్ద ఎత్తున ఒకేసారి ఎగబడ్డారు. దీంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. కాక అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు తలెత్తాయి. పోలీసులు వెంటనే స్పందించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం బలి ఇచ్చిన గొర్రెలను వండి భక్తులకు బోజనంగా పెట్టారు. ఆలయ ప్రాంగణంలో యాదవ భక్తుల బేరీల చెప్పులు వ్యాసాలు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండడంతో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. ఈ దిష్టి పూజ కార్యక్రమానికి పలువురు యాదవ ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

**డిఎస్‌పీ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు:**

లింగమంతుల స్వామి దిష్టిపూజ సందర్భంగా డిఎస్‌పీ నాగభూషణం, సీఐ సోమనారాయణ సింగ్ ఆధ్వర్యంలో 12 మంది ఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్లు 17, పోలీసులు 60 మహిళా సిబ్బంది 6, హెచ్‌జిఎస్ 18, 4 స్పెషల్ పార్టీలు మొత్తం 150 మందితో భారీ బందోబస్తులు పాల్గొననున్నారు.



## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ




*తుర్కపల్లి ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌ను విడుదల చేయకుండా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ బిల్లులు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రవీందర్‌రెడ్డి భవనంలో ఎస్ఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికీ సుమారు రూ.400 కోట్లు పెండింగ్లో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. విద్యార్థులు స్కాలర్షిప్ విడుదల గాక రెండు సంవత్సరాలుగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు స్కాలర్షిప్లు చెల్లిస్తేనే సర్టిఫికేట్లను ఇస్తామని తేల్చి చెబుతున్నారని అన్నారు. స్కాలర్షిప్ రాక వారి చేత నుంచి డబ్బులు కట్టక పై చదువులు చదువుకోలేక విద్యార్థులు వారి యొక్క చదువులను మధ్యలోనే ఆపివేస్తున్న పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం రాజకీయం వైపు చూస్తుంది తప్ప తెలంగాణలో ఉన్న విద్య వైపు విద్యార్థుల వైపు చూడకుండా తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతుందని అన్నారు. సంక్షేమ హాస్టల్లో 2018లో పెరిగిన మెస్, కాస్మోటిక్ చార్జీలు ఇప్పటివరకు అవే కొనసాగుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచకుండా సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులపైన ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. పేరుకు ఆర్భాటాలను పైకి ప్రచారం చేస్తున్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపైన ప్రత్యేక చొరవ చూపి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణ:గా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చలో డిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



*నల్లగొండ అర్బన్,22జనవరి,ప్రభాతవార్త:*
విభజన హామీలను సాధించడంలో సిఎం కెసిఆర్ విఫలం అయ్యారని తెలంగాణ జనసమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారబోయిన శ్రీధర్‌లు ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 30,31న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జిల్లా కు సంబందించి కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా, విభజన చట్టంలోని హామిలను కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ సందర్భంగా జనసమితి జిల్లా ఉపాధ్యక్షులు సాతీరు యాదయ్య, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ వీరా నాయక్, భోజనం నర్సి రెడ్డి , రమానుజన్, బాస్కర్‌రరెడ్డి ఏడుకొండలు, పాల్గొన్నారు.

## బివిఎఫ్ నియోజవకర్గ కన్వీనర్‌గా గుండ్లపల్లి నవీన్‌కుమార్

*తుంగతుర్తి, జనవరి 22, (ప్రభాతవార్త):*



బహుజన సమాజ్ పార్టీ అనుబంధ సంఘమైన బహుజన వాలంటరీ ఫోర్స్ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్‌గా గుండ్లపల్లి నవీన్ కుమార్, మహిళా కన్వీనర్‌గా వీర్ల అనుసయ నియమించినట్లు బీవీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ సభావట్ బాబు నాయక్ తెలిపారు. ఆదివారం 9 నియోజకవర్గల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ బీఎస్‌పీ మహిళా కన్వీనర్ కమిషన్ శోభా బాయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా పోరాడాలని బీవీఫ్ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ బొడ్డు కిరణ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు పిడమర్తి దశరథ, మండల నాయకులు కొండగడుపుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

*నూతనకల్, జనవరి 22, (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలు సమ్మిటి సుధాకర్ అన్న కూతురు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మెట్టు వీరయ్య. పిట్టల లింగయ్య కుటుంబాలను ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు తీగల దిరిధర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం, చంద్రకళ, వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుపల్లి అంజయ్య, ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, లింగారెడ్డి, బండపల్లి సాయిలు, రజాక్, బండపల్లి శ్రీనివాస్, జూలూరు కేశవచారి, జటంగి గణేష్‌యాదవ్, బత్తిని లక్ష్మయ్య, ఉప్పుల వెంకన్న, వీరమల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల గణేస్‌యాదవ్, నెల్లుట్ల మహేస్, బత్తిని వెంకటేశ్, ఉప్పుల శ్రీనివాస్, మెట్టు కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ చక్రవర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ

*పెన్‌పహాడ్, జనవరి 22, (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదులు పెద్ద కుమారుడు సాఫ్టేర్ ఉద్యోగి కళ్యాణ్‌చక్రవర్తి ఇటీవల ప్రమాద వశాత్తు సాగర్ ఎడమ కాల్వలో జారీ పడి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదివారం ఎంపీపీ నెమ్మాది బిక్షం పరామర్శించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కుమారుడు లేనిలోటు తల్లిదండ్రులకు తీరని లోటని వారికి దేవుడు మనో బలాన్ని ఇవ్వాలని కోరారు. పరామర్శించిన వారిలో నాయకులు మామిడి పరంధాములు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొల్లె జానయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

*రాజాపేట, జనవరి 22, (ప్రభతవార్త):*

రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గంలో ఇన్చార్జి బీర్ల ఐలయ్య శ్రీ వాసరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం సభ్యులు బీర్ల ఐలయ్యను శ్రీ వాసరి మాత చిత్రపటం శాలువాతో సత్కరించి, సంఘ భవనంకు వచ్చి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రఘునాథపురంలో గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఐక్యత, సేవ, ఆధ్యాత్మిక కార్య క్రమాలు ఆదర్శంగా ఉన్నాయని బీర్ల ఐలయ్య కొనియాడారు. రఘునాథపురంలో సంఘ భవన నిర్మాణం గొప్ప విషయమని ప్రశంసించారు.



ఆర్యవైశ్యులతో నియోజకవర్గంలో తనకున్న స్నేహ సంబంధాలను వివరించారు. బీర్ల ఐలయ్యతో పాటు రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమిల మహేందర్‌గౌడ్ లను కూడా ఆర్యవైశ్యులు సన్మానించారు. ఈ కార్య క్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం, బిజ్జాల వెంకట్ లింగం, చెట్లపల్లి శ్రీధర్, కందుకూరు నాగరాజు, బిజ్జాల నగేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు బింగి రమేస్, బల్లయాదేశ్, గోలి కిరణ్, చిన్న పోచయ్య, గొరింకల సంజీవ, వాకిటి మల్లయ్య, గోవి కిరణ్, సూర శ్రీను, బల్ల శేషాద్రి, రాంజీ నాయక్, చిమ్మి సత్యనారాయణ, రంగ నరేష్, రవీందర్‌నాయక్, ఇంజ నరేస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ తక్షణమే డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

*దేవరకొండ, జనవరి 22, (ప్రభాతవార్త):*

మండలంలోని కొండ భీమనపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని పెంచికల్ పహాడ్ రైతు వేదిక నందు నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలందరికీ వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘం నాయకులతో దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేకమంది పేదలు నివాస గృహం లేనివారు చాలా మంది ఉన్నారని, వారిలో కూడా కడు నిరుపేదలు చాలామంది ఉన్నారని, అందులో నిజమైన లబ్దిదారుల ఎంపిక చేస్తేనే పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. ఇండ్లు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని, స్థానిక శాసనసభ్యులు రమావాత్ రవీంద్రకుమార్‌ను కోరారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గంలో అర్హులైన దళితులందరికీ దళిత బంధు అందేలా



చూడాలన్నారు. గౌరవ అధ్యక్షులు పోట్ల ఇద్దయ్య, సలహాదారులు అంకురి దానయ్య, జైపాల్, దేరవకొండ మండల ప్రధాన కార్యదర్శి కొట్టెం కృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండ్రు నర్సింహులు ఆశయాలను సాధించాలి

*ఆలేరుటౌన్, జనవరి 22, (ప్రభాతవార్త):*



కామ్రేడ్ బండ్రు నర్సింహులు ఆశయాలను సాధించాలని అరుణోదయ నాయకు రాలు బండ్రు విమలక్క అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో కామ్రేడ్ బంద్రు నరసింహులు వర్ధంతి సందర్భంగా తన నివాసం ముందు ఉన్న అమరవీరుల స్మారకస్థూపంకు రైతు కూలీ పోరాట సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విమ లక్క మాట్లాడుతూ విప్లవకారులందరూ ఐక్యమత్యంగా ఉండాలని కోరుకునే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి అమర్, సంఘ నాయకులు రామకృష్ణ, పెద్దులు, సత్తన్న, బైరాగి, విష్ణు, యాదన్న, రమేస్, కుటుంబ సభ్యులు బంద్రు ప్రభాకర్, బాస్కర్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాముల మహాపడిపూజ

*ఆలేరుటౌన్, జనవరి 22, (ప్రభాతవార్త):*



పోచమ్మ గుడి ఆవరణలో చింతపండు వెంకటేశ్‌స్వామి నిలయంలో గురుస్వామి, గణ పురం ఇంద్రదాస్ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో శివస్వాములు మహా పడిపూజ ఆదివారం నిర్వ హించారు. 12 మెట్లు ఏర్పాటు చేసి, దీపారాధన అభిషేకం నిర్వహించారు. భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు యేలుగల కుమారస్వామి, బొడ్డు రమేస్, కొప్పు ఉమేస్, గంజి వెంకటేశ్, సంతోస్‌కుమారన్, అయ్యప్ప గురుస్వామి, మంగళంపల్లి నాగరాజు, భక్తులు చింతపండు పద్మజ, ఎలుగల స్వర్ణలత, కొకల శ్రీదేవి, గరిగె శ్రావణి, గరిగె వర్షిక, కోకల సందీప్, యేలగల సాత్విక్, దేవ్, సీత శ్వేత, కరుణ, లతా, శ్రీజ, బార్గవి, ఉదయ్, అంజి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*నూతనకల్, జనవరి 22, (ప్రభాతవార్త):*



ఆత్మకూర్‌ఎస్ మండల పరిధిలోని మిడతనపల్లి గ్రామానికి చెందిన గుడిసె సతీష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా 2004,05 బ్యాచ్ మిత్రులు ఆ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం కింద 35వేల రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు. అందజేసిన వారిలో పరిక పల్లి నగేష్, గడ్డమీది శ్రీనాథ్, సైదులు, రవి, సతీష్, నర్సయ్య, వీరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*కట్టంగూర్, జనవరి 22 (ప్రభాతవార్త)*



మండలంలోని భాస్కర్లబావికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు పుట్టపంగి రవి మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, ముద్దం విజయ్, అల్లి అంజన్‌కుమార్, కత్తుల బిక్షం, బెప్పంగి కిరణ్, కత్తుల సందీప్, గాదెపాక నరేష్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

*మాడ్గులపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):*



వ్యవసాయ విద్యుత్ మోటారు బాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చెర్వుపల్లి గ్రామానికి చెందిన కోలగట్ల వెంకటరెడ్డి అదే గ్రామానికి చెందిన కట్టా అరుణ వ్యవసాయ విద్యుత్ మోటారు చెడిపోవడంతో రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిదిరి కుంగి కాలుజారి బావిలో పడి నీట మునిగి మృతి చెందాడు. మృతుని భార్య కోలగట్ల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*డిండి, జనవరి 22 (ప్రభాతవార్త*

డిండి మండల సర్వసభ్యసమావేశాన్ని ఈనెల 23న సోమవారం ఉదయం పదిగంటలకు ఎంపిపి మాధవరం సునీతాజనార్దన్‌రావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ గిరిబాబు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలానికి చెందిన ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని, వివిధశాఖల సిబ్బంది తగిన సమాచారంతో సమావేశానికి హాజరుకావాలి ్ందిగా ఆయన కోరారు.

## నేటినుంచి ఉత్సవాలు

*డిండి, జనవరి 22 (ప్రభాతవార్త*

మండలంలోని చెరుకుపల్లిలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ, ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ గ్రామ స్పంచి ఏమిరెడ్డి సుధామణివెంకటరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలను ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీవరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

*నల్లగొండ అర్బన్,22జనవరి,(ప్రభాతవార్త:*



పట్టణంలోని 43వ వార్డు గొల్లగూడకు చెందిన ఫ్రీడం క్రికెట్ అసోసియేషన్ టీంకు టీషర్టులను నాగం ఫౌండేషన్ చైర్మన్ , బిజెపి రాష్ట్ర నాయకులు నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనాలని,ఆటలతో మానసికంగా ఆరోగ్యంగా , ఆత్మవిశ్వాసంతో ఉంటారని , యువత తప్పు దోవ పట్టకుండా ఆటలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్య క్రమంలో నాగం హాస్పిటల్ మేనేజర్ ఫకీరు మోహన్‌రెడ్డి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక చేయూత

*చిట్యాల, 22జనవరి,(ప్రభాతవార్త:*



తమ తోటి కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న అతనితో కలిసి చదువుకున్న స్నేహితులు చేయూత నిచ్చేందుకు ముందుకు వచ్చి స్నేహఅస్తాన్ని అందించారు.చిట్యాల జెడ్‌పిహెచ్ఎస్‌లో 1995-96 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన గుంటోజు యాదగిరి అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఏపని చేయలేని స్థితిలో ఉండటంతో అతని స్నేహితులైన పూర్వ విద్యార్థులు ఆదివారం అతనికి 10వేల నగదును అందజేసి తమ స్నేహానికి అర్థం చెప్పారు.

## టియుడబ్ల్యుజె-హెచ్ 143 నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ కమిటి ఏకగ్రీవ ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 22 (ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తకసంఘం భవనంలో టియుడబ్ల్యు య్జెహెచ్ 143 నియోజక వర్గకమిటి, యూనియన్ అనుబంధ ప్రెస్‌క్లబ్, నియోజకర్గ ఎల్రక్టానిక్ మీడియా కమిటీ లను ఆదివారం స్థానిక వర్తక సంఘం భవన ంలోజరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా త్రిపురం రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మనుకొండ రామిరెడ్డి, కోశాధికారి చింతరెడ్డి గోపిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వండ్ల నాగరాజు, మల్లెంపల్లి శివభిక్షం,శతిరెడ్డి,నరేష్‌రె డ్డి,శివబ్రహ్మం, సహాయ కార్యదర్శులుగా మాళోతు రవీంద్రనాయక్, హిందుజ, కార్యవర్గ సభ్యులుగా రాకేష్,సురేష్, సుధాకర్, సుబ్బా రావు, నరేష్‌లు ఎన్నికయా ్యరు. యూనియన్ అనుబంధ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గా దుగ్గి ఉషశ్రీ, ప్రధాన కార్యదర్శిగా బత్తిని శోభన్, కోశాధికారిగా ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా రమణకుమార్, పాండునాయక్, విశాఖ, యుగంధర్, సహాయ కార్యదర్శులుగా వీరశంకర్, శంకరాచారి, శ్రీను ఎన్నికయ్యారు. ని యోజకవర్గ ఎల్రక్టానిక్ మీడియా అధ్యక్షులుగా దొంతగాని రాజారమేష్, ప్రధాన కార్యదర్శిగా సాముల వెంకటరెడ్డి, కోశాధికారిగా రమేష్,ఉపాధ్యక్షులుగా నరేష్, సందీప్, వెంకటేష్, రాకేష్, గురవయ్య, శివారెడ్డి, సహాయ కార్యదర్శులుగా వల్లపుదాసు నాగరాజు, వినయ్, యరగాని నాగరాజులను ఎను ్నకున్నారు. ఈ కార్య క్రమంలో టియుడబ్ల్యు హెచ్‌హెచ్- 143 యూనియన్ జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్టులు త్రిపురం నర్సింహారెడ్డి, ఎలక సైదులు, ధూళిపాళ శ్రీనివాసరావు, ఒరుగంటి నర్సింహారావు, ఎస్ఎం.రఫి, సుంకరి క్రాంతికుమార్, భోజనపల్లి నాగేశ్వర రావు, వట్టికూటి మహేష్, లింగం మధు, తండు వెంకన్న, హరీష్, లక్ష్మణ్ తదితరులు

# కేసరబాద్, కేసారం గ్రామాలలో అభివృద్ధి పండుగ

### రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి

*సూర్యాపేట, జనవరి 22, (ప్రభాతవార్త:*



సూర్యాపేట నియోజకవర్గంలో అభివృద్ధి పండుగకు తెరలేపారు సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూర్యాపేట రూరల్ మండలం కాసరబాద్, కేసారం గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంబం వండుగ వాతావరణంలో ఉత్సవంలా జరిగాయి. మంత్రికి స్వాగతం పలుకుతూ పల్లెల్లో నలుదిక్కుల బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లతో గ్రామాలు గులాభీమయంగా మారినాయి. మహిళలు మంత్రికి ఎదురు వచ్చి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం మొదటగా కాసరబాద్‌లో 20 లక్షల వ్యయంతో గ్రంథాలయ భవనం, ఓపెన్ జిమ్‌లను ప్రారంభించిన మంత్రి, కేసారం గ్రామంలో కోటి 25 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్ వాడీ భవనం, గ్రామ పంచాయితీ భవనం, ఓపెన్‌జిమ్‌లతో పాటు పల్లె దావఖానలను ప్రారంభించిన మంత్రి, 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పల్లెలలో కనపడుతున్న అభివృద్ధి 25 మేళ్లుగా పాలిస్తున్న మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో లేదన్నారు. కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యం అన్న మోనపోతే దగపడుతాం అని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జడ్పీటీసీ జీడి బిక్షం, ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, రమణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ముదిరెడ్డిసంతోష్‌రెడ్డి, నాగరాజు, గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా పిల్లి రామరాజు యాదవ్

*నల్లగొండ కల్చరల్,22జనవరి,(ప్రభాతవార్త:*



నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని వారికి భరోసా ఇస్తూ ఉన్నారు బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , 8వవార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్. ఆదివారం నల్లగొండ మండలం చెన్నుగూడెంకు చెందిన జెట్టి రాములుకుటుంబానికి 10వేలు, శాంతి నగర్ 6వ వార్డుకు చెందిన అందుగుల లక్ష్మమ్మ కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు.ఈ కార్యక్రమంలో కడారి సైదులు,ముదిగొండ వెంకన్న, కత్తుల శంకర్, కూరపాటి యాదగిరి, సిరిగొమల్ల శ్రవణ్, ఈర్ల నాగరాజు, దుబ్బాక మల్లేష్, మర్రి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

*నల్లగొండ అర్బన్,22జనవరి,(ప్రభాతవార్త:*



ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందించడమే తులసి హాస్పిటల్ లక్ష్యం అని హాస్పిటల్ వైద్యుడు మాలె సంతోష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో డెవలప్‌మెంట్ కమిటి సహకారంతో గొల్లగూడ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి , ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువ జన క్రీడల అభివృద్ధి అధికారి కీసర ధనుంజయ్, స్టేడియం అభివృద్ధి కమిటి అధ్యక్షుడు బొమ్మపాల గిరిబాబు, ప్రధాన కార్యదర్శి రహీం,కోశాధికారి అర్జున్, తాజుద్దీన్, షరీఫ్ , కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాక్‌గ్రేడ్‌కు సహకరించాలి

*నల్లగొండ అర్బన్,22జనవరి,(ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మొట్టమదటి దూర విద్యాలయం అని, యూనివర్సిటీ న్యాక్ గ్రేడ్‌కోసం వెళుతుందని అందుకు కౌన్సిలర్లు ,విద్యార్థులు సహకరించాలని యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మనాయక్ కోరారు. ఆదివారం నల్లగొండలోని రీజినల్ సెంటర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాయం ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఆఫీస్ సబార్డినేట్‌నుండి ఐఏఎస్‌దాకా సెలక్టు అయ్యారన్నారు.ఈ సమావేశంలో అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు కౌన్సిలర్లు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల దూర విద్య విద్యార్థులు,కళాశాల కోఆర్డినేటర్ సుంకరి రాజారాం పాల్గొన్నారు.



# స్నేహమేరా జీవితం...ఆ విశ్వాసమే శాశ్వతం..

## సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కట్టంగూర్, జనవరి 22 (ప్రభాతవార్త)**

బాల్యం ప్రతిఒక్కరి జీవితంలో మధురానుభూతులను పంచుతుంది. విద్యార్థి జీవితం చదువుతో ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో పాఠశాల, కళాశాల, యూనివర్శిటీల్లో తోటి విద్యార్థులు ఎందరో పరిచయమవుతారు. ఇలా యువత, వృద్ధాప్యం వరకూ కొనసాగే జీవిత పయనంలో స్నేహితులు పెరుగుతూనే ఉంటారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో ఒక సందర్భంలో అనేక పరిచయాలు జరుగుతాయి. కానీ మన మనస్సుకు కొన్ని పరిచయాలే చేరువవుతాయి. అందులో మన గుండెల్లో నిలిచిపోయే జ్ఞాపకాలే ఈ అందమైన జ్ఞాపకం."పూసే ప్రతి పువ్వు వాడిపోయినా, కాసే ప్రతి కాయ రాలిపోయినా, పుట్టిన ప్రతి జీవితం మరణించినా, వాడిపోనిది, రాలిపోనిది, మరణించనిది స్నేహమొక్కటే!!." మాటలతో పుట్టి..చూపులతో మొదలయ్యేది కాదు స్నేహమంటే. మనసులో పుట్టి మట్టిలో కలిసేంత వరకూ తోడుగా ఉండేదే స్నేహం. ఏదైనా సాధించిన తర్వాత గుర్తించేది..లోకం. ఏదైనా సాధించగలవు అని నమ్మేది...కుటుంబం. ఏదైనా సరే సాధించగలవు..అనే నమ్మకాన్నిచ్చేది. ..స్నేహం. ఆనందించే అనుభవాలెన్నో... స్నేహం అనే మాధుర్యంలో కురిపించే మమకారాలెన్నో...స్నేహం అనే బంధంలో పంచుకునే బాధలెన్నో... ఆ స్నేహానికి చిరునామా నువ్వైతే...నీతో చిరకాలం స్నేహితుడిగా...ఉండటానికి ఎత్తాల్సిన జన్మలు ఎన్నో. అర్థం చేసుకునే మనసు.. క్షమించే గుణం..చెయ్యందించే స్నేహం..ఓదార్చే హృదయం...ఇవే మన జీవితానికి నిజమైన ఆస్తులు.."అంటూ ఇలా గత జ్ఞాపకాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లో పదోతరగతి విద్యార్థులు (1980-1985) పూర్వ సమ్మేళనం ద్వారా ఆదివారం నెమరు వేసుకున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల కాలం క్రితం చదువుకున్న సమయంలో నాటి జ్ఞాపకాలను ఒక్కొక్కటిగా గుర్తుచేసుకున్నారు. నాడు పదోతరగతిని చదువుకున్న పూర్వ విద్యార్థులు నేడు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో నిలిచి ఉన్నారు. గత రెండేళ్లుగా వీరంతా కలుసుకోవటానికి కృషి జరుగుతోంది. 15 మందితో ఏర్పాటైన ఓ కమిటీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇలా ఒక్కొక్కరుగా బాధ్యతలు తీసుకుని తలా కొంతమంది ఫోన్‌నెంబర్లు, అడ్రస్‌లు సేకరించి వేదికను నిర్ణయించుకున్నారు. అలా ఏర్పాటైందే ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం. వివిధ జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం ఆరు గంటల వరకూ ఉత్సాహ పూరిత వాతావరణంలో కొనసాగింది.



**ఆత్మీయ పలకరింపులు...ఆనందానికి అవధుల్లేవ్..**

సుదూర ప్రాంతాల వచ్చిన అందరూ ఒక్కచోటకు చేరడంతో వారిలో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 30 ఏళ్ల తరువాత కలిసిన సంతోషంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయికతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ప్రతిఒక్కరూ వచ్చి సందడిగా గడిపారు. గురువులకు ఘన సత్కారం జరిపి నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు పాటి రామచంద్రారెడ్డి, గంజి వీరయ్య, బీరెల్లి సత్యనారాయణరెడ్డి, పాదూరి భరత్‌రెడ్డి, దశరథరెడ్డి, విద్యాసాగర్ పాల్గొనగా ఆనాటి విద్యార్థులు మాజీ జడ్పీటిసి, తెలంగాణ టిపిసిసి సభ్యులు సుంకరబోయిన నర్సింహ, హైకోర్టు న్యాయవాది, మండల సలహాదారు డాక్టర్ శేరి ఛత్రపతి, అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గట్టిగొర్ల యాదగిరి, మేదర సంఘం రాష్ట్ర నాయకులు నోముల వెంకటేశ్వర్లు, గట్టిగొర్ల సత్తయ్య, ఎం.వెంకట్ రమణారెడ్డి టి.శ్రీనివాసులు, చిత్తలూరి జానకిరాములు, భాస్కర్, రవీందర్‌రెడ్డి, మేకల గోపాల్‌రెడ్డి, నాగోజు వెంకటాచారి, అంతటి వెంకటేశ్వర్లు, గుంతకండ్ల దామోదర్‌రెడ్డి, నిమ్మల యాదయ్య, కోమటి మురళి, ఇందిరా, సత్యవతి, కమల, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**-రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మనోహర్**

**-అక్రమ ఇసుక డంప్‌లు సీజ్**



**వలిగొండ ప్రభాతవార్త:**

వలిగొండ మండలంలోని వెములకొండ గ్రామంలో మూసినది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించి డంప్ చేయగా విశ్వాస సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్ డంప్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ .. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేయడం, డంప్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి జనవరి 22 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**కట్టంగూర్, జనవరి 22 ప్రభాతవార్త**

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కట్టంగూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత యందు విద్యనభ్యసించిన 1997-98 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంతా సమావేశమయ్యారు. 25 ఏండ్ల క్రిందటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆనాటి ప్రధానోపాధ్యాయులు దోకూరి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ముకుందం, యర్కల సత్తయ్య, యాదిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రమాదేవి, అచ్చుత్‌రెడ్డి, పి.కృష్ణమూర్తి, బక్కయ్య, శోభారాణి, పద్మజ పాల్గొన్నారు. పూర్వవిద్యార్థులు ఎక్సైజ్‌శాఖ సబ్‌ఇన్‌స్పెక్టర్ గుండు నాగరాజు, పోగుల నర్సింహగౌడ్, గోశిక అంజన్‌కుమార్, ఏకుల సైదులు, చౌగోని సైదులుగౌడ్, ఐతగోని మల్లిఖార్జున్‌గౌడ్, పామన్‌గుండ్ల బాలరాజు, రఘుపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:**



పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామంలో స్కూల్ గ్రౌండ్ వద్ద భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ మట్ట బాలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతం పరమేష్, ఎంపిటిసి చిలుక బుచ్చయ్య, వార్డు మెంబర్లు, కందాల గణేష్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సంఘం గణేష్, రైతు సమన్వయ కోఆర్డినేటర్ జడల అంజయ్య, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మనుపాటి సంపత్, బిఆర్‌ఎస్ కార్యదర్శి కందాల నరసింహ, పెద్దమోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి జనగణన చేపట్టాలి

**హుజూర్‌నగర్ జనవరి 22 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి జనగణన చేపట్టాలని బిసి సంక్షేమసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిసి ముఖ్య నాయకుల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బిసిలకు జనాబా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. స్థానిక ఎన్నికలలో 33 శాతం రిజర్వేషన్ 18 శాతానికి తగ్గించి బిసిలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బిసిల పట్ల చూపుతున్న వివక్షతను బిసిలు గుర్తించి తమ హక్కులసాధన కోసం ఐక్యం కావాలన్నారు. తదనంతరం హుజూర్‌నగర్ పట్టణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చక్రహరి రామరాజును శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ డిపివో యువి.రామ్మోహన్‌రాజు, హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గడ్డం అంజియాదవ్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కర్ణ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గురుకులాల్లో అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న టీచర్లకు, లెక్చర్లకు వెయిటేజ్ ఇవ్వాలి

**వేములపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:**

గురుకులాలలో పనిచేసే అవుట్‌సోర్సింగ్ లెక్చరర్‌లకు, టీచర్లకు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న రాబోయే గురుకుల టిజిటి, పిజిటి, జేఎల్, ప్రినిసిపాల్‌ల నోటిఫికేషన్లలో వెయిటేజ్‌ను కల్పించాలని మైనార్టీ గురుకులాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఎండి నజీరోద్దీన్ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్, యాదగిరి, శ్రీనివాస్, దశరథ, విజయ్‌లు పాల్గొని వినతిపత్రం అందజేశారు.



## పలు కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

రామగిరి, జనవరి22, ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన పలువురు ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబాలను ఆదివారం రాత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఓదార్చు. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన కంటిపూడి రాంబాబు తల్లి, అదే విధంగా సమాజిక సేవకులు నూనె రాజేశం తల్లి, ఇటీవలే వివిధ అనారోగ్య కారణాలతో మరణించారు. కాగా వీరిద్దరి కుటుంబాల సభ్యులను పరామర్శించి ఓదార్చు. అనంతరం చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళ్ళర్పించారు. ఆయన వేంట మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఎంపిటీసీ చిదం మహేష్, కాట సత్యం, మంథని సీనియర్ నాయకులు అంజీమ్‌ఖాన్, సదానందం, శ్రీనివాస్ తదితరులు రామగిరి కాంగ్రేస్ నాయకులున్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**- కళ్యాణానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- కళ్యాణంలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో మాఘ అమావాస్యను పురస్కరించుకొని సీత రామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం (రాముల బండ) జాతర మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కళ్యాణ మహో త్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్, జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పర్శరాంగౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణాకర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, క్యాషియర్ తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ ధర్మాన్ని సంరక్షించుకోవాలి

**పల్లెల్లో హిందూధర్మంపై విస్తృత ప్రచారం**

**ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ డా.శంకర్ సూచన**

జగిత్యాల,ప్రభాతవార్త :

హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంచాలకులు డాక్టర్ శంకర్ పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మికవేత్తలు,ఆధ్యాత్మిక సేవా సంస్థల ప్రతినిధులు ,దేవాల యాలు, నిర్వా హకులు, సత్సంగ్ సభ్యులు ఆదివారం జగిత్యాల గీత భవన్‌లో సద్భావన సదస్సు నిర్వ



హించారు.ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ హిందూ సమాజం రాబోయే రోజుల్లో సమస్యలు ఎదుర్కొనే పరిస్థితులున్నాయని ఈ విషయంలో ప్రతి హిందువు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఎదో ఒక చోట హిందువుల మీద ఇతర మతస్థులు దాడులు చేస్తున్నారని, వీటిని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. పల్లెల్లో హిందూ ధర్మం గురించి ప్రచారం చేసి ప్రజ లను చైతన్యం చేయాల్సిన అవశ్య కత ఉందన్నారు. హిందువులను జాగృతం చేసేందుకు సేవా కార్యక్రమాలు పల్లెల వరకు కలిసికట్టుగా విస్తరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ శంకర్ అన్నారు. సమావేశంలో ప్రతినిధులు అశోక్‌రావు, తవుటు రాంచంద్రం, సాయి మధుకర్, నీలం దశరథరెడ్డి, బండారి లక్ష్మినారాయణస్వామి, జీడిగె రాము, పాంపట్టి రవీందర్, బట్టు రాజేందర్,వేముల రాంరెడ్డి,ఎలాగుర్తి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 8 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల అరిగోస

**ప్రజా క్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతాం**

**తెలంగాణ ప్రజలకు బిజెపి భరోసా...**

**బీజెపి జాతీయ కార్యదర్శి, పెద్దపల్లి మాజీ ఎంపి డా.జి.వివేక్ వెంకటస్వామి**

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గత ఎనిమిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస పడుతున్నారని, ప్రజలకు భరోసా కల్పించడానికే "ప్రజాగోస-బిజెపి భరోసా" అనే కార్యక్రమం చేపట్టినట్లు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, శంకర్రావుపేట, మల్లన్నపేట, వెంగలపూర్, నందిపల్లి,రాపల్లి, ఇస్రాజ్‌పల్లి, అబ్బాపూర్, చిల్వాకోడూర్,గోవిందుపల్లి,గొల్లపల్లి గ్రామాల్లో బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తనకు ముఖ్యమంత్రి పదవి ఎడమకాలి చెప్పుతో సమానమని వ్యాఖ్యా నించి అంబేద్కర్‌ని అవమానపరి చారని ,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడి దేశంలోని కోట్లాది ప్రజల మనో భావాలు దెబ్బతీశారని అన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటిస్తూ ఎనిమిదిన్నర ఏళ్ల కెసిఆర్ పాలనలో గత 70 సంవత్సరాలలో ఎన్నడూ జరగనంత అవినీతి జరిగిందని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అంటూ రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. ఎనిమిదిన్నర ఏళ్ల పాలనలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించడానికి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అంటూ ప్రజల్లోకి వచ్చి మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు 15 లక్షల నుండి 18 లక్షల వరకు నష్టపరిహారం అందిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి కేవలం 7 లక్షల రూపాయల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొని పెద్దపల్లి జిల్లా జగిత్యాల జిల్లా ప్రాంత ప్రజల నోట్లో మట్టి కొట్టారని,దీనిపై ధర్మపురి నుండి



ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ భూనిర్వాసితులకు పరిహారం ఇప్పించడంలో విఫలం అయ్యారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా ఉపాధ్యాక్షుడు గాజుల మల్లేషం, జిల్లా ఓబిసి అధ్యక్షులు కొక్కు గంగాధర్,గొల్లపల్లి మండల అధ్యక్షుడు కట్ట మహేష్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం,దళితమోర్చా రాష్ట్ర కార్యదర్శి అధికార ప్రతినిధి ఓరుగంటి చంద్రశేఖర్,కాడే సూర్య నారాయణ,స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్,వివిధ మండల అధ్యక్షులు సంగెపు గంగారాం,మెడవేని శ్రీధర్, జెజ్జారపు లవన్,ధర్మపురి అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ నేదరి సాయికృష్ణ, మండల నాయకులు శ్రీపతుల గంగారాం, గుడ్ల కృష్ణారాజు,స్వామిరెడ్డి వెంకటేష్, కళ్యాణ్,శేఖర్, రాజు, గంగరాజం, లక్ష్మణ్,రమేష్‌రెడ్డి,అంజలి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పౌజ్ టీచర్లపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన టిఎస్‌యుటిఎఫ్

సిరిసిల్ల, ప్రభాతవార్త :




13 జిల్లాల బ్లాక్ చేసిన స్పౌజ్ ఉపాధ్యాయులు బదిలీలకు అనుమతినివ్వాలని లకిడకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట మౌన ప్రదర్శన చేస్తుంటే పోలీసులు వారిపై దాడికి దిగి వారిని పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని టిఎస్‌యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసుల నిరంకుశ వైఖరికి నిదర్శనమని తమకు న్యాయం చేయండి మొర్రో అని మొత్తుకుంటున్నా ప్రభుత్వం కనికరం చూపకుండా చిన్న పిల్లలను సైతం చూడకుండా పోలీస్ స్టేషన్లకు తరలించడం బాధాకరమన్నారు.

## రూ. 12,516 విరాళం అందజేసిన ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నూతన నిర్మాణం చేపట్టారు. ఆలయ నిర్మాణం కోసం ఆలయ సొసైటి సభ్యులు ఓదెల మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు హరిపురం ఉప సర్పంచ్ గ్యారవేని నాగరాజు యాదవ్‌ను కోరగా ఆయన వెంటనే ఆలయ సొసైటి సభ్యులకు 12,516 రూపాయలు ఆలయానికి విరాళం అందజేసి తన పెద్ద మనస్సును చాటుకున్నారు.గోపరపల్లి ఉప సర్పంచ్ బండి రవి, ఆలయ కమిటి సభ్యులు తోట ఐలయ్య గౌడ్, కాసారపు ఐలయ్య గౌడ్, పాలకుర్తి రమేష్ గౌడ్, కాసారపు బిక్షపతి గౌడ్, మహేందర్ గౌడ్, పూదరి రవి గౌడ్, కాసారపు మల్లయ్య గౌడ్, తోట గట్టయ్య గౌడ్, జంగ అజయ్, రాజు, హరిపురం ఉప సర్పంచ్ నాగరాజు యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు

**అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం**
**తీరు మారుకుంటే ప్రభావిత గ్రామాల నుంచి పోరాటం తప్పదు దేవక్క**

*రామగిరి, జనవరి22, ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని జీయంతో పాటు సంబంధిత అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించడంతో, సంబంధిత అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేసిన ఎంపిపి ఆరేల్లి దేవక్క పలువురు అధికారుల తీరు మారకుంటే ప్రభావిత గ్రామాల నుంచి పోరాటం తప్పదని ఆదివారం హెచ్చరించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండల ఎంపిపి ఆరేళ్ళి దేవక్క ఒక ప్రకటన విడుదల చేశారు. ఈప్రకటనలో రామగిరి మండలంలోని ఎక్కువ గ్రామాలు సింగరేణి సంస్థలో ప్రభావితమై ఉన్నాయని అన్నారు. ఈక్రమంలో మండలంలోని ఆయా ప్రభావిత గ్రామాల ప్రజా ప్రతినిధులను కలుపుకుంటూ సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయ్యాల్సి ఉంటుందన్నారు. ఈక్రమంలో మండలంలోని ఎంపిపితో పాటు తదితర ప్రజా ప్రతినిధులకు పోటో కాల్ ప్రకారం సమావారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తు చేశారు. కానీ ఇవేం పట్టనట్టు సింగరేణి అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రకటనలో ఆరోపించారు. అదే విధంగా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధిగా ఒక ఎంపిపికి ఇవ్వాల్సిన ఆయా ప్రభావిత సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామాల్లో చేసే అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభాలకు ఆహ్వానించకపోవడం ఏరియాలోని సంబంధిత అధికారుల తీరుపై మండి పడ్డారు. అదే విధంగా సంబంధిత అధి కారుల తీరు మారకుంటే మండలంలోని ప్రభావిత గ్రామాల్లో నుంచి జీయం కార్యయలంను ముట్టడించి పోరాటం చేపట్టడం తప్పదని దే విధంగా సంబంధిత సింగరేణి అధికారులపై రాష్ట్ర మంత్రులతో పాటు, జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదును చేయడం జరుగుతుందని ప్రకటనలో పేర్కోన్నారు.

## పోచమ్మ తల్లికి చలి బోనాలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



ప్రతి యేట మాఘ మాసంలో అమావాస్య మరుసటి రోజున పోచమ్మ తల్లికి చలి బోనాలను సమర్పిస్తారు. ఈ మేరకు మొదటి ఆదివారం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల మహిళలు భక్తి శ్రద్ధలతో చలి బోనాలను తీసుకొచ్చి పోచ్చమ్మకు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్ర మంలో మహిళ సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## దళితబందుతో దళితులను మోసం చేస్తున్నా కెసిఆర్

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్**

*చొప్పదండి ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబందు పేరుతో దళితులను మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితబందు పేరుదళితులను మోసం చేస్తున్నదని దీని నిదర్శనం గత సంవత్సరం బడ్జెట్‌లో 17.700 కోట్లు కేటాయించి ఒక నిరుపేద కుటుంబానికి దళితబందు ఇవ్వలేదని దళితులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిరుపేద కుటుంబాలకు దళితబందు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్రములోని ఎమ్మెల్యేలు రాష్ట్రమంత్రులు ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడే పరిస్థితిలో లేనందునే అన్ని శాఖలకు కేటాయించినటువంటి బడ్జెట్ ఖర్చు పెట్టకుండాఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తక్షణమే కేటాయించినటువంటి బడ్జెట్ ఖర్చు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సచివాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## చొప్పదండి లయన్స్ క్లబ్‌కు అవార్డులు

*చొప్పదండి ప్రభాతవార్త:*




లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 జి అంజనాద్రి రీజియన్‌మీట్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఈ లయన్ సంవత్సరం 2022-23 ఇప్పటివరకు చేసిన సామాజిక సేవలను గురించి పలు అవార్డులు రీజియన్ చైర్మెన్ లయన్ సామ ఎల్లారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ పాల్గొని రీజియన్ ఉత్తమ అధ్యక్షులు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ కోశాధికారి, ఉత్తమ డిస్ట్రిక్ట్ 320 జి కోర్ టీం సభ్యులు, ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ అవార్డు హరితాతహారం చేసినందుకు అ వార్డులు ఇచ్చి లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సేవలను గూర్చి అభినందించారు.

## పలు కుటుంబంను పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల

*రామగిరి, జనవరి22, ప్రభాతవార్త*



మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన దాడి సతీష్ ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబంను ఆదివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. వివరా ల్లోకి వెళ్లితే మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన దాడి సతీష్ ఇటీవలే వివిధ మరణించారు. కాగా మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్నలున్నారు. ఈక్రమంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నివాళ్ళుర్పించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ దేవునూరి రజిత, మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దేవునూరి శ్రీనివాస్, తదితరులు రామగిరి కాంగ్రేస్ నాయకులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల తిరుపతిరెడ్డి కుటుంబాన్ని ఆదివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి పరామర్శించి వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈయన వెంట కరీంనగర్ జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, సొల్లు బాబులు తదితరులు ఉన్నారు.

## కరాటే బెల్ట్‌లు ప్రదానం చేసిన జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023కు ముఖ్య అతిథిగా హాజరైన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ విజేతలకు ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ ఆయన మాట్లాడారు. కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, శారీరకం, మానసికంగా ఆరోగ్యం కలు గుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో పోటీలను నిర్వహించిన నిర్వహకులు ప్రసన్న క్రిష్ణను, వెంకటేష్‌ను ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ అభినందించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, డాక్టర్ శరణ్య, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కరాటే మాస్టర్స్ మొండయ్య, భూమయ్య, వెంకటేష్, సాయి క్రిష్ణ, లక్ష్మణ్, పార్టిసిపెంట్స్ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోర్ ఏర్పాటు పనులను ప్రారంభించిన ఎంపిటిసి

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

మండలంలోని జూలపల్లి గ్రామంలో గల ఆదర్శ్ నగర్ శ్మశాన వాటికలో ఎంపిటిసి 15 ఫైనాన్స్ నిధులతో చేపడుతున్న బోర్ ఏర్పాటు పనులను ఆదివారం ఎంపిటిసి 1 శవ్వ శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, ఎంపిటిసి 2 అబ్బిడి వినోద, సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు చొప్పరి భీమరాజు, బండ రాయలింగు, పాలక వర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా రంగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా కొయ్యడ సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా న్యాలం సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొండ వెంకట రమణ గౌడ్, తాళ్ల లక్ష్మినారాయణ గౌడ్, సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, దొమ్మటి రాజమౌళి గౌడ్, కొయ్యడ మల్లేశం గౌడ్, కొయ్యడ బాపు గౌడ్, ఉయ్యాల శ్రీధర్ గౌడ్, కొయ్యడ సదయ్య గౌడ్, సలహాదారులుగా కొయ్యడ రాంమల్లయ్య గౌడ్, బొమ్మ భూమయ్య గౌడ్, కొయ్యడ మల్లయ్య గౌడ్, దొమ్మటి రాములు గౌడ్, కొయ్యడ శంకరయ్య గౌడ్ ఎన్నిక కాగా కార్యక్రమంలో బాలసాని వెంకటేశం గౌడ్, మొలుగూరి రాజవీర్ గౌడ్, కొయ్యడ సతీష్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, తాళ్ల రాజ్‌కుమార్ గౌడ్, భీమగోని శ్రీనివాస్ గౌడ్, గుడాల మారుతి గౌడ్, కొయ్యడ రవి, కొయ్యడ సది గౌడ్, సముద్రాల సది గౌడ్, ఠాగూర్ గౌడ్, కొయ్యడ శ్రీను గౌడ్ పాల్గొన్నారు.

# జీవో 317 బాధిత ఉపాధ్యాయుల అక్రమ అరెస్టు శోచనీయం

**- బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ**



చందుర్తి, ప్రభాతవార్త : 317 జీవో పేరుతో ఇతర జిల్లాలకు స్థానికేతరులుగా బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరూ రాబోయే బదిలీలలో తమకు ప్రాధాన్యం ఇచ్చి స్థానిక జిల్లాలకు వెళ్లేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, హైదరాబాద్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రయత్నించిన ఉపాధ్యాయులను ముందస్తుగానే అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్రుతి లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని స్థానికేతరులుగా బదిలీ కాబడిన ఉపాధ్యాయులకు రాబోయే బదిలీల్లో ప్రాధా న్యం కల్పించి వారు కోరుకున్న స్థానిక జిల్లాల్లోని ఖాళీల ఆధా రంగా బదిలీకి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిన్న 317 జీవో బాధిత ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని, భార్య భర్తలు ఒకే జిల్లాలో పనిచేసే విధంగా అంతర్ జిల్లా బదిలీలను 13 జిల్లాల ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని కోరుతూ తలపెట్టిన నిరసన దీక్ష సందర్భంగా 317 జీవో బాధిత ఉపాధ్యాయుల అరెస్టులు అక్రమం, శోచనీయమన్నారు. స్పౌజు ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆందోళన చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన చేసిన "మీరు టీచర్లా-రౌడీలా" అనే వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నామని, ధర్నాకు వచ్చే ప్రతి ఉపాధ్యా యులకు కూడా తప్పకుండా సెలవు పెట్టి వస్తారని అది తెలిసి కూడా ఆమె ఆగ్రహం వ్యక్తం చేయడం శోచనీయమన్నారు. అక్కడి ఉపాధ్యాయుల వివరాలు కనుక్కోమని డివోల ద్వారా తనిఖీ చేయించడం ఆమె నిరంకుశత్వానికి నిదర్శనమని, సాటి ఉద్యోగులకు సహాయం చేయడం పోయి వ్యతిరేకంగా మాట్లాడడాన్ని బిసి ఉపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన మంథని ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా తండ్రి దశదిన ఖర్మ కార్యక్రమం శనివారం రాత్రి తిలక్‌నగర్‌లోని ఆయన స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై ముస్తాఫా తండ్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు దొంతుల లింగం, నగునూరి రాజు, గట్ల రమేష్, దూళికట్ట సతీష్ తదితరులున్నారు.

## ఈ నెల 31న ఆర్జీ I జిఎం కార్యాలయంను ముట్టడిస్తాం

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నేత మడ్డి ఎల్లాగౌడ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న ఆర్జీ 1 జిఎం కార్యాలయంను ముట్టడిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ తెలిపారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని అడిగితే 120 కోట్ల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం అనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సొంత ఖర్చుతో శుద్ధి చేసిన నీటిని కార్మిక కుటుంబాలకు అందించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సిఎస్ఆర్ కింద ఇచ్చే నిధులను నిలిపివేసి కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీనివాస్, గౌతం గోవర్ధన్, ఎస్.వెంకట్ రెడ్డి, పర్లపల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, జి.ప్రభుదాస్, డి.సాయన్న, కత్తుల మల్లేష్, చక్రపాణి, పెద్దెల్లి శంకర్, మాటూరి యాదయ్య, దాసరి రామస్వామి, పడాల కనకరాజు, బూడిద మల్లేష్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## రామగుండం మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్‌కు దోహద పడేందుకు మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన జన్నం కళావతి (65) అనే వృద్ధురాలి పార్థివ దేహాన్ని ఆదివారం సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రామగుండం మెడికల్ కాలేజీకి అప్పగించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీకి చెందిన కళావతి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. ఐదేళ్ల క్రితం చెన్నూరులో సదాశయ ఫౌండేషన్ నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించగా, సమాజ హితం కోసం స్పందించిన కళావతి తన మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని అప్పుడే అంగీకారం తెలిపారు. కళావతి నిర్ణయాన్ని అభినందిస్తూ డోనర్ కార్డును కూడా అందజేశారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం క్షీణించి మృతి చెందగా, ఆమెకు భర్తలు, పిల్లలు లేకపోవడంతో ఆమె కోరిక మేరకు పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించడానికి ఆమె సోదరులు ముందుకు వచ్చారు. దీంతో రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్, ప్రతినిధి బేణిగోపాల్ త్రివేది, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, కెఎస్.వాసు, టెక్నీషియన్ ఆరిఫ్ స్పందించి నేరుగా చెన్నూరు వెళ్లి, అంబులెన్స్‌లో పార్థివ దేహాన్ని తీసుకు వచ్చి రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ సమక్షంలో అప్పగించారు. కార్యక్రమంలో రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ అప్పారావు, మెడికల్ కాలేజీ అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్థాపం చెంది కొడుకు ఉరి వేసి తాను ఉరివేసుకున్న తండ్రి

**-ప్రాణాలతో బయటపడ్డ కొడుకు హేమంత్**

**-మృతి చెందిన తండ్రి సోమయ్య**

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండల కేంద్రంలో కొడుకుకు ఉరి వేసి త ండ్రి ఆత్మహత్యకు పాల్పడగా ప్రాణాపాయం నుండి కొడుకు బయటపడగా తండ్రి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాళ్లోకి



వెళితే...మండల కే ం ద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన నూర సోమయ్య(30)కి ఏడు సం.ల క్రితం కోరుట్ల పట్టణానికి చెందిన కవితతో వివాహం జరగగా ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు సంతానం. కాగా గత కొన్ని నెలలగా భార్య భర్తలకు చిన్న చిన్న గొడవలు జరగడంతో భార్య కవిత తన ఇద్దరు కూతుళ్ళను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన సోమయ్య ఇంట్లో ఉన్న దులానికి తన కొడుకు హేమంత్‌కు ఉరి వేసి తాను వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇట్టి విషయాన్ని గమనించిన సోమయ్య తల్లి వెంటనే కాపాడటానికి ప్రయత్నించగా మనుమడు హేమంత్ ప్రాణాలతో బయట పడగా కొడుకు సోమయ్య మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అలలెత్తిన కలల ప్రపంచం పుస్తకావిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మలేసియా తెలుగు సంఘం దర్పనం ఆధ్యాత్మిక మాస పత్రిక సంయుక్తగా నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మలేసియా తెలుగు సంఘం గౌరవ సలహాదారు డాక్టర్ అచ్చయ్యరావు ఆరైవ వసంతాల జీవన గమనంపై ప్రచురించిన అలలెత్తిన కలల ప్రపంచం పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు డాక్టర్ కె వి రమణాచారి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్. సదాశివశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య టి. కిషన్‌రావు, డాక్టర్ ఎస్. చెల్లప్ప పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన బోరు మోటారుకు భూమిపూజ

రుద్రంగి, ప్రభాతవార్త :



జడ్పీ నిధులతో వెన్నెల సంక్షేమ సంఘం భవనంలో నూతన బోరు మోటారు ఏర్పాటుకు జడ్పీటీసీ గట్ల మీనయ్య ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బోరు మోటారుకు లక్ష యాభై వేల జడ్పీ నిధులు రావడం జరిగిందని, నిధుల మంజూరీకి కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆకుల గంగారాంను రుద్రంగి గంగపుత్ర సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ జమీలా బేగం, నాయకులు గంగం మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఆలయం పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకలు ఈనెల 22 నుండి 24 వరకు జరుగుతుండగా ఆదివారం మొదటి రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి నా బిడ్డను నాకియ్యి

**- తల్లి కండ్ల ముందే గోదావరిలో మునిగి మృతి చెందిన యువకుడు**
**- కాపాడుకోలేకోయిన కుటుంబ సభ్యులు**
**- తల్లడిల్లిన తల్లి హృదయం**

హాజీపూర్, ప్రభాతవార్త

తల్లి,తండ్రి కండ్ల ముందే కొడుకు గోదావరిలో గల్లంతై, మృతి చెందిన ఘటన హాజీపూర్ మండలంలోని ముల్కల్ల పుష్కర ఘాట్‌లో చోటుచేసుకుంది. కొడుకు మునిగి పోతున్న కాపాడుకోలేని నిచ్చల స్థితిలో తల్లిదండ్రులు... పూర్తిగా మునిగిన కొడుకు కనపడకపోయేసరికి "ఓ గంగమ్మ నా కొడుకును నాకీయమ్మ" అంటూ తల్లి రోదించిన తీరు అక్కడి వారిని కలచివేసింది. ఓ బిట్టు రా బిట్టు అంటూ తల్లడిల్లిన తల్లి. నానమ్మ కర్మకాండకు గోదావరికి వచ్చిన సల్లం హారర్షవర్ధన్ (20) గోదావరిలో స్నానం కోసం మునిగి గల్లంతయ్యాడు. మందమర్రి మండలం ఊరి రామకృష్ణాపూర్‌కు చెందిన సల్లం నారాయణ సింగరేణి ఉద్యోగి, కాసిపేట గనిలో విధులు నిర్వహిస్తున్నాడు. తొమ్మిది రోజుల క్రితం తన తల్లి పోసమ్మ మృతి చెందగా ఆదివారం



కర్మకార్యక్రమాల కోసం భార్య స్వరూప, కూతురు పావని, కొడుకు హర్షవర్ధన్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముల్కల్ల గోదావరికి వచ్చార. నారాయణ తన తల్లి కర్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో కొడుకు హర్షవర్ధన్ స్నానం కోసం గోదావరిలో దిగగా లోతు ఎక్కువ ఉండ డంతో అరుస్తూ నీటిలో మునిగిపోయాడు. కుటుంబ సభ్యులు తేరుకునేలోపే మునిగిపోయాడు. కళ్ల ముందే కొడుకు మునిగి పోతుండడంతో తట్టుకోలేక తల్లి హృదయం తల్లడిల్లింది. గంగమ్మ తల్లికి మొక్కులు మొక్కుతూ రోదిస్తున్న తీరు అక్కడి వారిని కలచివేసినంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో రాజలింగం, ఎస్సై ఉదయ్ కిరణ్, ఎంపిపి మందపల్ల స్వర్ణలత, సర్పంచ్ మంచాల శ్రీనివాస్‌లు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా రాత్రి 7 గంటల సమయంలో హర్షవర్ధన్ మృతదేహం లభించింది. హర్షవర్ధన్ సిసిసి సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమా మూడవ సంవత్సరం చదువుచున్నాడు.

**- హెచ్చరిక బోర్డ్ లేకపోవడమే కారణమా...**

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉండటం, ఘాట్ వరకు రోడ్డు సౌకర్యం ఉండడం, దగ్గరలోనే నీళ్లు ఉండడంతో ముల్కల్ల పుష్కర ఘాట్‌కు నిత్యం వందల మంది పుణ్య స్నానాలు, కర్మ కార్యక్రమాల కోసం వస్తుంటారు. గోదావరిలో లోతు ఎక్కువ ఉండటంతో కనీసం అక్కడం హెచ్చరిక బోర్డ్ కూడా లేకపోవడంతోనే హర్షవర్ధన్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. లోకు ఎక్కువ ఉందని



తెలియకపోవడంతో నా కొడుకు నీటిలో మునిగి చనిపోయాడని హర్షవర్ధన్ తల్లి ఆరోపిస్తుంది.

## డిసిసిబి చైర్మన్‌కి ఎమ్మెల్సీ కడియం పరామర్శ

ఐనవోలు,జనవరి22,ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార బ్యాంకు చైర మ్రన్ మార్నేని రవీందర్‌రావుకి ఇటీవల మల్లన్న జాతరలో ప్రమాదవశాత్తు కుడి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదివారం ఐనవోలులోని మార్నేని నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గర్మిళ్లపల్లి సర్పంచ్ గండి మల్లిక రమేష్, రైతుబంధు సమితి కన్వీనర్ కంకర శ్రీను, పూర్ణచందర్,డబ్బా శ్రీను,వెంకన్న తదితరులు ఉన్నారు.

## సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



నస్పూర్, ప్రభాతవార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నస్పూర్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొండ్ర లింగయ్యను మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు ఆదివారం తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నస్పూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, ఉపాధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి, కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, కోడూరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి తమ్ముడు మృతి

**అన్న పరిస్థితి విషమం**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



భీమని మండలం, మల్లిడి గ్రామంలో అప్పటిదాకా ఇద్దరూ కలిసే ఉన్నారు. కలిసే పనులను చేశాఉ. విధి వక్రీకరించి ఒకే ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా, అన్నయ్య తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన మల్లిడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలపిన వివరాల ప్రకారం మల్లిడి గ్రామ శివారులో ఉన్న మణికంఠ రైస్ మిల్లుకు వడ్లను పట్టించేందుకు ఇద్దరు అన్నదమ్ముడు ట్రాక్టర్‌పై బయలుదేరారు. సరిగ్గా రైస్ మిల్లు సమీపానికి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలోతమ్ముడు గుర్రాల గిరి (28) ట్రాక్టర్ ట్రాలీ క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న రాజకుమార్‌కు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసపత్రికి 108 ద్వారా తరలించినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన వద్దకు చేరుకొని పోలీసులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కన్నెపల్లి ఎస్సై సురేష్ వర్మ తెలిపారు. కాగా సంఘటన స్థలంలో మృతుని తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

**- మల్లిడి గ్రామంలో విషాదఛాయలు...**

గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే యువకుడు గుర్రాల గిరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడు పోలీసు కావాలనే పట్టుదలతో ఈమధ్యనే కానిస్టేబుల్ ఈవెంట్స్‌కి ప్రిపేర్ కావడం, సెలక్షన్ జరగకముందే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదకరఘటన చోటు చేసుకోవడం పట్ల పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. గుర్రాల రాజకుమార్‌కు వివాహం జరిగి మూడు సంవత్సరాలు అవుతుందని, అతనికి భార్య కవిత ఉన్నట్లు తెలిపారు.

## పనిచేసే ప్రభుత్వాన్ని మర్చిపోవద్దు

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్**
**-- ఎమ్మెల్యే రసమయితో కలిసి నుస్తులాపూర్ పంచాయతీ కార్యాలయం ప్రారంభం**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. నుస్తులాపూర్ లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని స్దానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రావుల రమేష్‌ను ఆయన కుర్చీలో కూర్చొబెట్టారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని విస్మరించొద్దని కోరారు. లోక్ సభ ఎన్నికల్లో తనపై గెలిచిన బండి సంజయ్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని తెలిపారు. రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. కాళేశ్వరం నీళ్ళతో రాష్ట్రమంతా సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎవరైనా తెలంగాణ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే కారు కిరాయి పెట్టి ఎంత అభివృద్ధి జరిగిందో తెలియజేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ విరిగా నిధులు మంజూరు చేశారన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## సింగరేణి నిధులున్న అభివృద్ది నోచుకోని నస్పూర్ మున్సిపాలిటీ

నస్పూర్, ప్రభాతవార్త:



సింగరేణి నిధులు పుష్కలంగా ఉన్న నస్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని బిజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు ఆరోపించారు. గడపగడపకి బిజేపీ ప్రచారంఓల భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలోని 15 వార్డు సంగమల్లయ్యపల్లేలో ఆదివారం నాడు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఒక అసమర్థ, చేతకాని ఎమ్మెల్యే ఉండటం వ్లే మున్సిపాలిటి అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. సింగరేణి నిధులు ఇక్కడ ఖర్చు పెట్టకుండా సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాలకు తరలించిన ఎమ్మెల్యే మాత్రం అడ్డుకోవడం లేదని అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన సమస్యలే నెలకొన్నాయని, డ్రైనేజ్, త్రాగునీరు, పట్టాలు వంటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కానం కావాలంటే బిజేపి ప్రభుత్వం వస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయని అనానద్రు. ఈ కార్యక్రమంలో ఈర్ల సదానందం, తమ్మనవేని సతీష్, బుద్దే రాజన్న, కొండ వెంకటేష్, సమ్రాజ్ రమేష్, కరే చక్రి, కోంతం మహేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పాలం మల్లేష్ యాదవ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఏడాదిన్నర క్రితం మరణించిన దుర్శేడి అంజయ్య కుటుంబానికి రామకృష్ణ కాలనీకి చెందిన మిత్ర రియల్ ఎస్టేట్ ఎండి. పాలం మల్లేష్ యాదవ్ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్



మాట్లాడుతూ... గ్రామానికి చెందిన దుర్శేటి అంజయ్య మరణించడంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉందని మానవత దృక్పంథంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఉద్దేశ్యంతో మిత్ర రియల్ ఎస్టేట్ తరపున 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మిత్ర రియల్ ఎస్టేట్, ఎండి పాలం మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిన్నెర సారయ్యతో పాటు వేల్పుల గోపి యాదవ్, మావురపు శ్రీనివాస్, ఆవుల రమేష్, మిత్ర రియల్ స్టేట్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా

## రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తా ముఖ్యమంత్రి, కేటిఆర్‌ల చొరవతోనే అభివృద్ధి చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర.

చొప్పదండి నియోజక వర్గన్ని అన్ని విధాలుగు అభివృద్ధి పథంలో తీసుకు వచ్చానని అధి ముఖ్యమంత్రి చొరవతోనే అభివృద్ధి జరిగిందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర మండలం బూరుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరులతో ముచ్చటించారు.. 654 నాలుగు కోట్లు నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రజలు ఇబ్బందులు తెలిసిన వాడిగ ప్రజల కష్టాలను



గుర్తించి సమస్యలు తీరుస్తున్నాని అన్నారు. ముఖ్యమంత్రికి తనపై ఉన్న నమ్మకంతో నిధులు ఇస్తున్నారని అన్నారు. ఆదనపు టిఎంసి కాలువ నిర్మాణం,నారాయణపూర్ కుడి ఎడమ కాలువ నిర్మాణాల కోసం రైతుల,ప్రజల సమస్యలు ముఖ్యమంత్రికి వివరించి భూసేకరణ చట్టప్ర కారంగా నష్టం జరుగకుండా నిధులు అందే విధంగా చూశానని అన్నారు.మోతె రిజర్వాయర్ తూంల ఏర్పాటుకు నిధులు విడుదల అయ్యాయని అన్నారు. కొండయపల్లి నుండి ర్యాలపల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించానన్నారు. త్వరలోనే పనులు మొదలవు తాయని అన్నారు. నారాయ ణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల కోసం ప్రత్యేకంగా ముఖ్య మ త్రి వద్ద చర్చించానని త్వరలోనే సమస్య పరిష్కరించ బడుతాయని అన్నారు. గ్రామ సభ ఏర్పాటు చేసి నిర్వాసి తులను గుర్తించి పరిహారం అందిస్తానని అన్నారు. చొప్పదండి మున్సిపాలిటికి 72 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. చొప్పదండి నియోజక వర్గం కాళేశ్వరం జలాలతో వాటర్ హబ్‌గా మారతుందని అన్నారు.

## బిజెపి ఎస్సీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మాదాసు రాజు

వరంగల్ ప్రభాతవార్త జనవరి 22:

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మాదాసు రాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు రాజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదాసు రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో నిబద్ధతతో పార్టీకి పనిచేసిన ప్రతివారికి గౌరవం లభిస్తుందని అన్నారు. ఎస్సీల మనోభావాలను పెంపొందించేల నిజాయితీగా క్రమశిక్షణతో చిత్తశుద్ధితో పార్టీ ఆదేశాల మేరకు సహచర కార్యకర్తను కలుపుకుని నడుచుకుంటానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి 11వ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ జ్యోతి వాస్తు పండితులు నమిలకొండ రమణచార్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుండి విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠ, నిత్య పూర్ణాహుతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పండితులు నమిలకొండ రామకృష్ణచార్యులు, భరత్ స్వామి, అరవింద ఆచార్యులు, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ ఆచార్యులు, దివ్య ప్రబంధం శాస్త్రి, భరత్ కుమారచార్యులు, రామ్ శ్యామ్, ఆలయ అధ్యక్షులు రమణ రెడ్డి, గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి, కార్య నిర్వాహకులు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త స్వర్గీయ బీనపల్లి కుమార్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రారంభించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం పెంపొందుతాయని తెలిపారు.



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### -- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఆదివారం వీణవంక మండలం వాలీబాల్ క్రీడాకారులకు వీణవంక సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రెస్సుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధారుఢ్యం, ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. యువత ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడి మోసపోతున్న కాలంలో ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న పోలీస్ వారికి, గ్రామపెద్దలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి లత శ్రీనివాస్, రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య, వీణవంక సర్పంచ్ నీల కుమారస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు సిద్ధిపల్లి మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ భానుచందర్, నీల పున్నమి చందర్, నాని, మండల యువత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి విరాళం అందజేత

### - దాతను సన్మానించిన కమిటీ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన తీర్థాల కుమారస్వామి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాత తీర్థాల కుమారస్వామిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, కమిటీ సభ్యులు అల్లం లక్ష్మిరాజ్యం, పెట్టెం లింగయ్య, పెట్టెం నారాయణ, గ్రామస్తులు బగ్గని శ్రీనివాస్, అల్లం తిరుపతి, బుద్దె కొమురయ్య, తీర్థాల సురేందర్, కొక్కు రాజేశం పాల్గొన్నారు.

# జమ్మికుంట (ఐజెయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నర్సిని శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట టియుడబ్ల్యుజె (ఐజెయు) ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా నర్సిని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యక్రమం ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు తాడూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌లు హాజరయ్యారు. వారి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. నర్సిని శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు 4వ సారి వరుసగా జమ్మికుంట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దూలం అంజయ్య గెలుపొందారు. ఒక్క ప్రధాన కార్యదర్శి ఎన్నికకు మాత్రమే నలుగురు పోటీ పడగా ఇద్దరూ అభ్యర్థులు గణేష్, రఘుపతి పోటీ నుండి విరమించుకోగా గంగారపు రఘుబాబు, దూలం అంజయ్యలు పోటీ లో నిలిచారు. వీరికి ఓటింగ్ నిర్వహించగా మొత్తం 47 ఓట్లు పోలు కాగా దూలం అంజయ్యకు 25 ఓట్లు, గంగారపు రఘు బాబుకు 22 ఓట్లు పడ్డాయి. మూడు ఓట్ల మెజార్టీతో దూలం అంజయ్య



గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా కొలగాని రాజేందర్, ఒల్లాల రవీందర్, పెరుమాండ్ల సదానందం, సహాయ కార్యదర్శులుగా కందికట్ల మధుసూదన్, యాద చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా బొనగాని యాదగిరి, పెరుమాండ్ల రవీందర్, కోశాధికారిగా ఎండి అన్వర్, కార్యవర్గ సభ్యులుగా రవీంద్ర చారి, పొలంపల్లి శ్రీరామ్ రెడ్డి, పనికెల మహేష్ యాదవ్, కాసర్ల రవీంద్ర చారిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, జమ్మికుంట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు తాడూరి కరుణాకర్, గాండ్ల శ్రీనివాస్, నర్సిని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.... నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గం తోటి జర్నలిస్ట్ సభ్యుల సమస్యల పరిష్కరానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్‌లకు నివేశన స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేలా పాటు పడాలని సూచించారు. జమ్మికుంటలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నర్సరి శ్రీనివాస్ ను పాత్రికేయులు పట్టణ ప్రముఖులు గజమాలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అనుమాన రాజేందర్, అయిత సంపత్, ఎదులాపురం నరేందర్, చందా రాజు, ఎండి. నసీరుద్దీన్, సీటి కేబుల్ బాబా, నేరెళ్ళ రఘుపతి, ముంజాల సాయికుమార్, ఎబూసి శ్రీనివాస్, రచ్చ గణేష్, మూల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎటూ చూసిన దుమ్ము, దూళి

**- అవస్థలు పడుతున్న వాహనదారులు**

**- టూటౌన్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**



మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 నుంచి నిత్యం బొగ్గు రవాణా చేసే లారీల కారణంగా ఎటూ చూసిన తీవ్రమైన దుమ్ము, దూళి లేస్తుంది. ఈ క్రమంలో ఆ దారి గుండా ప్రయాణించే సింగరేణి కార్మికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే బొగ్గు తరలించే లారీలపై టార్పాలిన్స్ కప్పకపోవడం, లారీల నుంచి ఎగిసిపడే దుమ్ము, దూళి రోడ్లపై పేరుకుపోవడంతో ఇక్కడ పరిస్థితులు దుర్భరంగా తయారవుతున్నాయి. ఆ మార్గం గుండా రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇది ఇలా ఉంటే రోడ్లపై గుంతలు వాహన దారులను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అయితే లారీల రాకపోకల కారణంగా దుమ్ము, దూళి లేస్తూ పొగ మంచు కప్పినట్లుగా కనిపిస్తుంది. వాహనదారులు ఆదారి గుండా ప్రయాణించే సమయంలో ముందు వచ్చే సరిగ్గా కనపడక పోవడం, గుంతలుగా ఉన్న రోడ్ల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంతేగాకుండా లారీలలో నుంచి బొగ్గుపెళ్లలు కింద పడటంతో వాహనదారులు గాయాల పాలవు తున్నారు. ప్రజల పడు తున్న ఇబ్బందు లను తెలుసుకున్న గోదావరి ఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్యాంపటేల్, కళాధర్ రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి జీడికె 11ఎ చౌరస్తా వద్ద ఫేస్ టూ నుంచి సిహెచ్‌పి, బి పవర్ హౌస్‌కు వెళ్లే లారీలపై స్పెషల్ డ్రైవ్‌ను ఆదివారం నిర్వహించారు. టార్పాలిన్ కప్పకుండా బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీల డ్రైవర్లకు జరిమానాలు విధించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఖచ్చితంగా బొగ్గు లోడ్‌తో వెళ్లే క్రమంలో టార్పాలిన్స్ కప్పాలని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. లేకపోతే జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులకు వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మరో వైపు కోరుతున్నారు.

# ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం నిర్వహించిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 317జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలు తెలపాటానికి విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన చర్యలను టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల తరుపున ఖండించడం జరిగిందన్నారు.ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ఉపాధ్యాయాలను అవమానంచడం బాధకరం అన్నారు.ఉపాధ్యాయులు రోడిలనడం సరికాదని అన్నారు.317 జీవో ఉపాధ్యాయులకు న్యాం చేసేల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమానాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో 6 లక్షల సిసి రోడ్లకు శంఖుస్థాపన చేసిన సర్పంచ్ ఉదయాదేవి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఆదివారం మేకల రాజు ఇంటి నుండి కొంగరి చిన్న మల్లయ్య ఇంటి వరకు 2 లక్షలు, గూడూరి శశికళ ఇంటి నుండి డి 86 కెనాల్ వరకు 2 లక్షల సిసి రోడ్డు నూనెటి సదానందం ఇంటి నుండి వంగ రాయమల్లు ఇంటి వరకు రెండు లక్షలతో సిసి రోడ్లు నిర్మాణ పనులకు సర్పంచ్ ఆకుల ఉదయా దేవి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. ప్రజల మౌళిక వసతుల కొరకు గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, కన్వీనర్ డాక్టర్ సతీష్, వార్డు సభ్యులు వంగ తిరుమల రాయమల్లు, తీగల సదానందం, అల్లం సతీష్, మీనుగు సంతోష్, క్యాతం వెంకన్న, అప్పని తిరుపతి, పందెన నరసింగం, రామినేని సునీల్, రాచర్ల రాజేశం, నూనెటి రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానాలలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన మాధవ సేవ పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన సులోచన హస్పటల్ వైద్యులు ప్రముఖ ఫిజిషియన్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ఈఎన్‌టి నిపుణులు వద్దూరి శ్రావణ్ కుమార్, ఆర్థోపెడిక్ కృష్ణ చైతన్య, దంతా వైద్య నిపుణులు రాజశేఖర్, ప్రశాంత్, కంటి వైద్య నిపుణులు రఘురాం తదితరులు శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మానాల గ్రామ సర్పంచ్ నల్లాల లక్ష్మి బుచ్చన్న, ఉప సర్పంచ్ రెడ్డిపల్లి రాజయ్య, ఎంపిటిసి అనిత రెడ్డి, ఉపాధ్యాయులు గౌతం కృష్ణ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులుగా పోలోజు రమేష్ ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రామాలయంలో ఓదెల గ్రామ విశ్వ బ్రహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు నాగవెల్లి ఈశ్వరయ్య ఆధ్వర్యంలోఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా గ్రామ అధ్యక్షునిగా పోలోజు రమేష్, ఉపాధ్యక్షునిగా నూతి ప్రతాప్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మణపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగుల మల్యాల లక్ష్మణాచారి లను సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... సంఘం నాకు ఇంత బాధ్యత అప్పజెప్పినందుకు సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానని, అన్ని రంగాలలో ముందుండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నూతి శంకర్, నాగవల్లి శ్రీమన్నారాయణ, నూతి మల్లయ్య, నూతి సత్యనారాయణ, నూతి కృష్ణ, బ్రహ్మణపల్లి రమేష్, నాగుల మల్యాల లక్ష్మీరాజ్యం, నాగవెల్లి మహేందర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలి

**- తెలంగాణ రైతు సంఘం నాయకులు చెలుపూరి రాములు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని, రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని, రైతులకు ఎరువులు ఉచితంగా ఇవ్వాలని ఆదివారం జమ్మికుంటలోని తెలంగాణ రైతు సంఘం భవనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెలుపూరి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి 26న కరీంనగర్‌లో ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిందని అన్నారు. దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి గీతా భవన్ చౌరస్తా వరకు ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ ని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి సి 2 ప్లస్ 50 శాతం ఫార్ములా ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మద్దతు ధరలు రైతులకు అందేలా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్ధత లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకో వాలని అన్నారు. జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలులో వస్తున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# గంగాధర మండల ప్రెస్‌క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాళ్ళబండి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అన్నారు. ఈకార్యక్రమంలో కొండగట్టు దేవస్థానం ఆలయ కమిటి సభ్యులు పుల్కం నర్సయ్య,ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు చిందం రాజమౌళి,మండల ప్రధానాకార్యదర్శి జారతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మంద వేణుగోపాల్,శ్రీనివాస్,మచ్చె రవి,బేతి గంగాధర్, గంగాధర రాజేశం,శ్రీరాం రవీందర్,సిహెచ్. నర్సయ్య, ఎం. మధుసూధన్‌రెడ్డి,మేడి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సేవాదళం గ్రామశాఖ అధ్యక్షుడిగా పిట్టల నరేష్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం నారా యణ పల్లి గ్రామా నికి నరేష్‌ను కేసీఆర్ సేవాదళం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్య క్షుడు దండే వెంటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆదివారం నియామక పత్రాన్ని అంద జేసినట్లు మండల శాఖ అధ్యక్షుడు బింగి రాజు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా సబ్బు అనిల్,గుర్రాల సాగర్ ప్రధాన కార్యదర్శిగా నక్క కార్తీక్,కార్యవర్గ సభ్యులు కీసర కుమార్,కార్తీక్,చొప్పరి అజయ్,సుంక చందు, కొత్తిరెడ్డి, మేమారెడ్డి, సబ్బు సంతులను ఎన్నకున్నట్లు ప్రకటించారు.

# అమిత్‌షా,మోడీ నాయకత్వంలో దేశంలో, రాష్ట్రంలో బిజెపినే



కోదాడరూరల్ జనవరి 22 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ దుర్మార్గంగా గెలిచిందని ఈ విషయం యావత్‌భారత దేశానికి తెలుసని మాజీ ఎంపి, పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పోలీసుల అండదండలతో గ్రామానికి ఒక ఎమ్మెల్యేను పెట్టి దుర్మార్గంగా గెలిచారని నైతికంగా బిజెపిదే విజయమని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఘంటాపథంగా చెపుతున్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్నతెలంగాణను 5లక్షల కోట్ల అప్పులపాలు చేశారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతి దేశంలో ఎవరు చేయలేదన్నారు. రాబోయే ఎన్నికలలో కెసిఆర్‌ను గద్దె దింపాలని, బిఆర్ ఎస్‌ను బొంద పెట్టాలని ధ్వజమెత్తారు. ఫిబ్రవరిలో అసెంబ్లీ రద్దయి మే నెలలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీరాష్ట్రంలో, దేశంలో పూర్తిగా బలహీనపడిందన్నారు. టిఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ నుండి నాయకులు బిజెపిలోకి రావాలని ఆయన స్వాగతం పలికారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో ఇకనుండి తాను పర్యటిస్తానని ప్రతి కార్యకర్త కోసం వస్తానని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, జిల్లా కార్య వర్గసభ్యుడు సాతు లూరి హనుమంతరావు, మునగాల మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎరగాని రాధాకృష్ణ, మహిళామోర్చా పట్టణ అధ్యక్షురాలు కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి మునగా నరేష్, ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ, ఐటి, సోషల్ మీడియా సెల్ అసెంబ్లీ కన్వీనర్ రౌతు కళ్యాణ్, గోపాలకృష్ణ, బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల చూపు బీఆర్‌ఎస్ వైపు: గొంగిడి



ఆలేరుటౌన్, జనవరి 22, ప్రభాతవార్త:

దేశ ప్రజల చూపు భారతీయ రాష్ట్ర సమితి వైపే అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం బీజేపీ, కాంగ్రెస్ పార్టీల పట్టణ, మండల కేంద్రానికి చెందిన బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, మంతపురి మాజీ సర్పంచ్ కందుల శంకర్, ఆలేరు మున్సిపాలిటి 11వ వార్డు బీజేపీ బూత్ అధ్యక్షులు దయ్యాల సంపత్, బహదూర్ పేట మాజీ ఉపసర్పంచ్ వట్టిపల్లి మొగిలి మల్లయ్య, ఆధ్వర్యంలో బారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి భారీ జన సమీకరణతో కోలాట బృందం, ఒగ్గు డోళ్ల నృత్య కళాకారులచే డిజే సౌండ్లతో బాణా సంచాలు పేల్చుతూ లక్ష్మీ గార్డెన్ వరకు బారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న ఏర్పాటు చేసిక కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్ అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆలేరు ఎమ్మెల్యే సునీత, అవసరానికో సంక్షేమ పథకాన్ని అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ నరపజలు కేసీఆర్‌ను బావి భారత ప్రధానమంత్రిగా కావాలని కోరుకుంటు న్నారని పేర్కొన్నారు. అనంతరం జంపాల దశరథ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ చైర్మన్ గడ్డమిది రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, దాసి సంతోష్, కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కందులు శ్రీకాంత్, పత్తి వెంకటేశ్, కుండే సంపత్, కుళ్ల వెంకటేశ్, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, పల్లె మహేస్, వట్టిపల్లి లక్ష్మణ్, రాములు, పూల శ్రవణ్, అంకిరెడ్డి, కృష్ణ, కర్రే వెంకటేశ్, ముదిగొండ శ్రీకాంత్, కుళ్ల శేఖర్, పర్శి నరేష్, గజరాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ నీటిని అందించకపోతే రోడ్డెక్కి ఆందోళన చేపడతాం

## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మోతె, జనవరి 22, ప్రభాతవార్త,



కోదాడ నియోజకవర్గంలోని మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిని తక్షణమే అందించకపోతే రైతుల పక్షాన రోడ్డెక్కి ఆందోళన చేపడతామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీటి ఆధారంగా మోతె, మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో రైతులు సుమారు 3 వేల ఎకరాల్లో యాసంగి పంటలు సాగు చేసుకున్నారన్నారని, ప్రస్తుతం ఎస్ఆర్ఎస్‌పీ నీటిని పెన్‌పహాడ్, చివ్వెంల, ఆత్మకూర్ మండలాలకు మళ్లించడంతో మోతె మండలంలోని లాల్ తండా, సిరికొండ, నామవరం, రాఘవాపురం, మోతె, కూడలి, బుర్కచర్ల, సర్వారం, గ్రామాల పరిధిలోని సుమారు 1500 ఎకరాలు, నడిగూడెం ,మునగాల మండలాల పరిధిలో సుమారు 1500 ఎకరాలలో వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 24 గంటల కరెంట్ కూడా సక్రమంగా ఇవ్వడంలేదని, దీంతో బోర్లు, బావుల ఆధారంగా వేసుకున్న వరి పంటలు సైతం ఎండిపోతున్నాయన్నాయని, సంబంధిత ఇరిగేషన్, ట్రాన్స్ కోఅధికారులు వెంటనే స్పందించి మోతె, నడిగూడెం, మునగాల మండలాలకు ఎస్ఆర్ఎస్‌పీ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పొలాలను కాపాడాలన్నారు. కొదాడ నియోజకవర్గంలో ఎస్ఆర్ఎస్‌పీ నీటితో పాటు 24 గంటల కరెంట్ కూడా సక్రమంగా అందించాలని లేని యెడల రైతులతో రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# మంత్రి ఎమ్మెల్యేలకు ఆహ్వాన పత్రికలు అందజేత


ఆర్వపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:



ఫిబ్రవరి 1 నుండి ప్రారంభం కాకుండాఅర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనర సింహాస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ కుమారులకు జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, ఆలయ చైర్మన్ విద్యాసాగర్ అందజేశారు. వారి వెంట నాయకులు కనుకు శ్రీనివాస్, పులిచర్ల ప్రభాకర్, ప్రభు, ఆలయ అర్చకులు రాంబాబు, అయ్యంగార్, ఆనంద్, దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు... పార్టీ శ్రేణుల్లో పెరిగిన జోష్....

తుంగతుర్తి, జనవరి 22, ప్రభాతవార్త:



నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని, టీఆర్ఎస్ నుండి బీఆర్ ఎస్‌గా ఆవిర్భవించడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగిందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి, గానుగుబండ గ్రామాల నుండి కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలకు చెందిన 100మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి, ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా అధికార పార్టీగా ఎంతో అభివృద్ధి సాగిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పులుసు వెంకటనారాయణగౌడ్, సూర్యాపేట జడ్పిటీసీ జీడి బిక్షం, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, అబ్బగాని సత్యనారాయణ, బాష బోయిన వెంకన్న, పులుగుజ్జ యాకయ్య, గాజుల యాదగిరి, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రచ్చ నవీన్, ఇరుగు మురళి, పుల్లూరు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవానికి ముస్తాబైన ఆలయం

## ఐద రోజులపాటు ఉత్సవాలు ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, జనవరి 22 ప్రభాతవార్త





జిల్లాలోని ఏకైక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయం స్వామివారి కళ్యాణోత్సవానికి ముస్తాబైంది. ప్రతి ఏటా నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు రోజుల పాటు ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రామడుగు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల్లో ప్రతి నిత్యం వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలను ఈనెల 28వ తేదీన ప్రారంభమై ఫిబ్రవరి 1 వతేదీన ముగుస్తాయి. ఈనెల 28న శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో మండపారాధన, గణపతిపూజ, పుణ్యాహావాచనం, రక్షాబంధనం, అఖండ కలశస్థాపన, అంకురార్పన, యాగశాల ప్రారంభం, గణపతి హోమాన్ని నిర్వహించనుండగా 29న దుర్గాహోమం, నవగ్రహహోమం, ఉత్సవ విగ్రహాల అభిషేకం, రాహుకాల పూజ, సామూహిక కుంకుమార్చనపూజ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేయనుండగా 30న రుద్రహోమం, లింగభిల్వార్చన, నవగ్రహ హోమం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగనుంది. ఈనెల 31న హోమం, మన్య సూక్తహోమం, శ్రీలక్ష్మీనారాయణహోమం, జయాది హోమం, పూర్ణాహుతి, సువర్చల సహితబ ఆంజనేయస్వామి అభిషేకం, ఆకుపూజ, వడ మాలధారణ, మూల విరాట్‌కు అభిషేకాలు, స్వామివారి ఎదుర్కోలు ఊరేగింపు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1న ఉదయం ఏకాదశి రోజున స్వామి వారి అభిషేకం, కల్యాణమండపస్థాపన, పందిరి పూజ, గోపూజ, శ్రీలక్ష్మీనారాయణస్వామి పారాయణం, గరుడముద్దవేయుట కార్యక్రమాలను నిర్వహించి సాయంత్రం 6.05 గంటలకు శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నారు. కల్యాణోత్సవం రోజున కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్-సత్తమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి కోమటి నర్సింహా స్వామి, గౌరవాధ్యక్షులు మీలా వేణుమాధవ్, ఇతర పాలకవర్గం వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిక కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేసింది.

### ఆహ్వానపత్రిక ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి...

మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో జరుగు కల్యాణ మహోత్సవ ఆహ్వానపత్రికను ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి అంతటి శ్రీను, ఆలయ కమిటీ చైర్మన్, వార్డు సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, కోమటి నర్సింహ, మీలా వేణు మాధవ్, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.